ఇబ్బందుల్లేకుండా ధాన్యం కొనుగోలు చేయాలి

నవతెలంగాణ కొండమల్లేపల్లి

రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా వరి ధాన్యం కొనుగోలను చేయాలని కొండమల్లేపల్లి మండల పీఏసీఎస్ చైర్మెన్ దూదిపాల వేణుధర్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించి రికార్డులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సెంటర్ నిర్వాకులు రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రైతులు తీసుకు వచ్చినటువంటి ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని అన్నారు. రైతులకు ఎలాంటి సమస్యలు తలెత్తిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

నల్లగొండ

సోమవారం | డిసెంబర్ 30, 2024 | www.navatelangana.com

రాగ్యానాయక్ 23వ వర్ధంతి

నవతెలంగాణ-నాగార్జునసాగర్



నందికొండ మున్సిపాలిటీ హిల్ కాలనీ మెయిన్ బజార్లో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సభావత్ చంద్రమౌళి నాయక్ ఆధ్వర్యంలో మాజీ శాసనసభ్యులు రాగ్యానాయక్ 23వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి నాయక్ మాట్లాడుతూ బంజారా జాతి ఆరాధ్య దైవం, సంఘానికి బంజారా జాతి పెద్దదిక్కుగా ఉన్న రాగ్యా నాయక్ మరణించి 23 సంవత్సరాల అయినప్పటికీ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు లింగాల పెద్దయ్య , నందికొండ మున్సిపాలిటీ కౌన్సిలర్లు రమావత్ మంగత నాయక్, హిరే కార్ రమేష్ జి,మాజీ ఉద్యోగ సంఘం జేఏసీ చైర్మన్ దేశ్యానాయక్ , పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు కందగట్ల వీరయ్య,,మహేశ్వర్ రెడ్డి సర్వారెడ్డి ,గాజుల రాము, ఏఐబిఎస్ఎస్ సంఘం యువ నాయకులు శివ నాయక్, కార్తీక్ నాయక్, బోయ సత్యం రెడ్డి, మంచ్య నాయక్ తదితరులు పాల్గొన్నారు.

జమిలి పేరుతో రాష్ట్రాల హక్కులను హరించే కుట్ర

● సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

నవతెలంగాణ-హాలియా

జెమిలి ఎన్నికల పేరుతో మోడీ ప్రభుత్వం రాష్ట్రాల హక్కులను హరించే కుట్ర చేస్తుందని సీపీఐ(ఎం) నల్లగొండ జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ఆవేదన వ్యక్తపరిచారు. సీపీఐ(ఎం) అనుముల మండల కమిటీ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పార్లమెంటులో అమిత్‌షా అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తూ అవహేళన చేశారని తక్షణమే మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఒకే దేశం ఒకే ఎన్నిక ఒకే పన్ను పేరుతో ఏకచత్రాధిపత్యం కొనసాగించాలని చూస్తున్నారని అన్నారు. ఇప్పటికే అనేక ప్రభుత్వ



రంగ సంస్థలను ప్రయివేట్ పరం చేశారని 44 కార్మిక చట్టాలు నాలుగు కోడులుగా కుదించి కార్మిక హక్కులు కాలరాసారని ఆవేదన వ్యక్తపరిచారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని రైతు భరోసా వెంటనే రైతులకు అందించాలని ఇప్పుడు చేపడుతున్న ఇంటి సర్వేలో అధికారులచే గ్రామ సభలు నిర్వహించి నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. అటవీ భూములకు హక్కు పత్రాలు కలిగిన రైతులకు పూమాతలో వెంటనే పట్టాదార్ పాస్ పుస్తకం అందించాలని డిమాండ్ చేశారు. హాలియాలో 48 సర్వే నెంబర్లు ఉన్న పేదలకు తక్షణమే ఇంటి పట్టాలు అందించి డ్రైనేజీ కరెంటు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కోన్ రెడ్డి నాగిరెడ్డి మండల కార్యదర్శి అవుతా సైదులు మండల కమిటీ సభ్యులు కత్తి శ్రీనివాస్‌రెడ్డి రేవెల్లి వెంకటేశ్వర్లు పొదిల వెంకన్న కారంపూడి ధనమ్మ కోరే రమేష్ తదితరులున్నారు.

రాగ్యానాయక్ జీవితం భావితరాలకు ఆదర్శం

● ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



మాజీ ఎమ్మెల్యే దీరావత్ రాగ్యా నాయక్ జీవితం భావి తరాలకు ఆదర్శనీయమని ఎమ్మెల్యే భత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. రాగ్యా నాయక్ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక రాజీవ్ భవన్‌లో రాగ్యా నాయక్ చిత్రపటానికి పూలమాలసి నివాళు లర్పించారు. అనంతరం కాలనీ నడకన బస్టాండ్ వరకు వెళ్లి అక్కడ ఉన్న ఆయన విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు అక్కడే ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం రాగ్యా నాయక్ ఎంతో కృషి చేశారన్నారు సేవ్ కాంగ్రెస్ సేవ్ మిర్యాలగూడ పేరిట తాను రాగ్యా నాయక్ స్థూపం నుంచి ర్యాలీ ప్రారంభించి తాను ఎమ్మెల్యేగా గెలిచినట్లు తెలిపారు. ఆయన ఆశయ సాధన కోసం కార్యకర్తలకు కృషి చేయాలి అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ భారతీ నాయక్, పిసిసి అధ్యక్షులు శంకర్ నాయక్ సీనియర్ నాయకులు స్కైలాబ్ నాయక్, రామలింగ యాదవ్, ఇనియాత్ అలీ, మహబూబ్ అలీ, పొదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, బక్కారెడ్డి బసవయ్యగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పురుగుల మందు సేవించి మహిళ ఆత్మహత్య

నవతెలంగాణ-చండూరు



ఆర్థిక సమస్యలు, భూ లావాదేవీల సమస్యలతో ఆత్మ హత్య చేసుకున్న సంఘటన ఆదివారం మున్సిపల్ కేంద్రంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. స్థానిక మున్సిపల్‌కేంద్రానికి చెందిన దోటీ వెంకటమ్మ (39) తనకున్న భూ సమస్యలు, ఆర్థిక సమస్యలతో బాధపడుతూ మనస్థాపానికి గురై పురుగుల మందు సేవించి ఆత్మహత్య కు పాల్పడింది.మృతురాలికి కొడుకు, కూతురు ఉన్నారు.మృతురాలి భర్త యాదయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచాలని వినతి

నవతెలంగాణ-చిట్యాల

చిట్యాల మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించి, వారి వేతనాలు పెంచే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వీరేశంను సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ కోరారు. చిట్యాల మండలకేంద్రంలో ఆదివారం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశంకు వినతిపత్రం అందజేశారు.నూతన పీఆర్సీలో కనీస వేతనం రూ.26 వేల నిర్ణయించి, మున్సిపల్ సిబ్బందిని అందర్నీ పర్మినెంట్ చేసి, ఎనిమిది గంటల పని విధానాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు.పెరుగుతున్న ధరలకనుగుణంగా మున్సిపల్ కార్మికుల వేతనాలు పెంచే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వర్కర్స్ యూనియన్(సీఐటీయూ)నాయకులు



జడల నర్సింహ,పాల లక్ష్మయ్య, బాకీ అండాలు, మేడిశేఖర్, నల్లశంకర్, మేడిశోభ, పద్మ, యమున,ధనలక్ష్మి, మల్లేష్, శ్రీకాంత్, దుర్గేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

మురళీ మరణం సీపీఐ(ఎం)కు తీరని లోటు

నవతెలంగాణ-చిట్యాల

సీపీఐ(ఎం) పిట్టంపల్లి గ్రామ సీనియర్ సభ్యులు రుద్రారపు మురళి (72)అకాల మృతి ఆ పార్టీకి తీరనిలోటని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్, అవిశెట్టి శంకరయ్యఅన్నారు.చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలో ఆదివారం మురళి మృతదేహంపై ఆ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో వారు పూలమాలలేసి నివాళుల్పించారు. కమ్యూనిస్టు కార్యకర్తగా కడవరకు పనిచేసిన మురళి అకస్మాత్తుగా మరణించడం పట్ల విచారం వ్యక్తం చేశారు.మురళి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా మురళి కుటుంబసభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల నాయకులు అరూరి శ్రీను, కత్తుల లింగస్వామి, మెట్టు నర్సింహ, మెట్టు పరమేష్, నెలికంటి నర్సింహా,



ఐతరాజు నర్సింహా, పి.నరేష్, వివిధ ప్రజాసంఘాల నాయకులు నాతివెంకట్రామయ్య, సుర్కంటి మోహన్‌రెడ్డి, బుచ్చిరెడ్డి, అరూరిశంభయ్య, బాతరాజు ఇస్తారి, ఊడుగు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

20వ రోజు కొనసాగిన సమగ్ర శిక్ష ఉద్యోగుల సమ్మె

నవతెలంగాణ-క్లాక్‌టవర్



సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ జిల్లా కలెక్టరేట్ ముందు కొనసాగుతున్న నిరవధిక సమ్మె 20వ రోజుకు చేరింది. ఆదివారం బతుకమ్మ ఆటలతో వారి యొక్క నిరసన తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మెలుగూరి కృష్ణ బొమ్మగాని రాజు మాట్లాడుతూ 20 రోజులుగా క్రమశిక్షణతో శాంతియుతంగా నిరసనలను వివిధ రూపాలలో తెలుపుతున్నప్పటికీ, విద్యా వ్యవస్థలో కస్తూర్బా గాంధీ పాఠశాలలో, మండల విద్యా వనరుల కేంద్రాలలో, భవిత కేంద్రాలలో, కాంప్లెక్స్ స్థాయిలో, జిల్లాస్థాయిలో అనేక రకాల పనులు, బోధన ఆగిపో యినప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్ల కోసం పోరాటం చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని వెంటనే తమను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేసి ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. వీరి యొక్క సమ్మెకు మద్దతుగా ఎంఈఎఫ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మల్లేపాక వెంకన్న మాదిగ, లంకపల్లి నగేష్‌మాదిగ,గట్టుమల్లన్న, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొంపల్లి భిక్షపతి, రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ అబ్దుల్లా, జిల్లా అధ్యక్షులు ఎండీ యూసిఫుద్దీన్, ప్రధాన కార్యదర్శి కోట సింహాద్రి, సూర్యాపేట జిల్లా అధ్యక్షులు జి.సత్యనారాయణ, జిల్లా బాధ్యులు మాధవరెడ్డి, దస్తగిరి, సుధీర్ కుమార్, ఎండి జాన్ హాజరై మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి.సావిత్రి, కోశాధికారి పుష్పలత, సాయిల్, ఉపాధ్యక్షులు వెంకట్, జి.వెంకటేశ్వర్లు, ఎర్రమల్ల నాగయ్య, ప్రచారకార్యదర్శి చందపాక నాగరాజు, బంటు రవి, లలిత, కొండయ్య యాదయ్య, యాట వెంకట్, జి.వెంకటేశ్వర్లు,ధార వెంకన్న, శ్రీనివాస్, వి రమేష్, వసంత, సుజాత, నిరంజన్, వెంకటకృష్ణ, నాగయ్య, భిక్షం, బిక్షమా చారి, మొయిజ్ ఖాన్, పరమేశ్, నాగభూషణంచారి, రహీం, పాండునాయక్, జానయ్య చంద్రమౌళి, యాదయ్య పాల్గొన్నారు.

సహకార సంఘం ప్రహరీకి శంకుస్థాపన

నవతెలంగాణ-చండూరు



స్థానిక రైతు సేవా సహకార సంఘం ఆవరణలో సంఘం సొంతనిధులు రూ.13 లక్షలతో ప్రహరీనిర్మాణ పనులకు ఆదివారం ఆ సంఘం అధ్యక్షులు కోడి సుష్మా వెంకన్న శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సొసైటీ అభివృద్ధిలో భాగంగా చుట్టూ ప్రహరీ నిర్మాణం చేస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మెన్ గుండమల్ల శ్రీనివాసులు, డైరెక్టర్లు బోడ అంజనేయులు, కట్ట భిక్షం, చింత శకుంతల, మిట్టపల్లి రాజు, చెరుపల్లి ఆంజ నేయులు, దుబ్బాక రాములు, బనవత్ ఘంసిరాం, గిరి సత్తయ్య, అచ్చిన శ్రీనివాసులు, డోలె నర్సాజి, మొగుదాల దశరథ, సంఘం సిబ్బంది, సాగర్ రెడ్డి, కొత్తపాటి సతీష్, ఇడికోజు నాగరాజు, పున్న సైదులు, రాంగోపాల్, రామకృష్ణ, జానయ్య, జగదీష్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే సమాజ నిర్మాతలు

● ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర అని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఆదివారం నకిరేకల్ పట్టణానికి చెందిన ప్రభుత్వ ప్రధానోపాధ్యాయులు బాణాల రాంరెడ్డి ఉద్యోగ విరమణ సభలో మాట్లాడారు. విద్యాబోధన చేస్తూ విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనన్నారు.పాఠశాల అభివృదికి, విద్యార్థుల అభివృద్ధికి వారు చేసిన సేవలను అభినందించారు. కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు దైద రవీందర్ మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమాజ నిర్దేశకులని, విద్యార్థుల భవిష్యత్తుకు మార్గదర్శకులని పేర్కొన్నారు. అనంతరం రాంరెడ్డి దంపతులను సన్మానించారు.ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

టీపీసీసీ అధ్యక్షున్ని కలిసిన కొండేటి మల్లయ్య

నవతెలంగాణ-నకిరేకల్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌ను ఆయన నివాసంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ జనరల్ సెక్రెటరీ కొండేటి మల్లయ్య మర్యాదపూర్వకంగా కలిశారు.శుభాకాంక్షలు తెలియజేశారు.



బలహీన వర్గాల ఆశాజ్యోతి రాగ్యానాయక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

బలహీనవర్గాల ఆశాజ్యోతి మాజీ ఎమ్మెల్యే దిరావత్ రాగ్యా నాయక్ అని ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం నియోజక వర్గ అధ్యక్షులు ధానావత్ చిట్టిబాబు నాయక్ గిరిజన ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మూడ్ తిరుపతి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి కుర్ర కృష్ణకాంత్ నాయక్, నాయకులు సైదులు నాయక్, భాషా నాయక్, ఎంఇఓ బాలాజీ నాయక్, వెంకన్న నాయక్‌లు అన్నారు. రాగ్యా నాయక్ 23వ వర్ధంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని బస్ స్టాండ్ సమీపంలో విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్య క్రమంలో బాబు సింగ్, సేవ్యా నాయక్, ధర్మా నాయక్, గోపి నాయక్, చందు నాయక్, బాలు నాయక్, నరసింహ నాయక్,హరి నాయక్,సీతారాం నాయక్, శంకర్ నాయక్, శ్రీను నాయక్, మోతీలాల్ నాయక్, పంతులు నాయక్, మక్లా నాయక్, నెహ్రూ నాయక్, హరి, హేమా నాయక్, కోట నాయక్, గిరిజన ఉద్యోగ ఉపాధ్యాయ నాయకులు, ప్రజా ప్రతినిధులు కుర్ర శ్రీను, చీన్య నాయక్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

అభిలాష్‌నాయక్ జన్మదిన వేడుకలు



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కుమారుడు నేనావత్ అభిలాష్ నాయక్ జన్మదిన వేడుకలను ఆదివారం కొండమల్లేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద కేక్ కట్ చేసి జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉట్కూరు వేమన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కాసర్ల వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల యువజన అధ్యక్షులు మూడవత్ మంగ్యా నాయక్, ప్రెస్ వెల్ఫేర్ అసోసియేషన్ మండల అధ్యక్షులు ఏరుకొండ రాము, మాజీ ఎంపీటీసీలు రమావత్ జగన్ నాయక్, ఇస్లావత్ శంకర్ నాయక్, గంధం సురేష్, ఏ కుల సురేష్, నీలం శ్రీనివాస్ యాదవ్, కొడిదాల వెంకటయ్య, శ్రీను, శివ తదితర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



సాగర్‌లో సందర్శకుల సందడి

● సాగర్ సందర్శించిన సబ్ కలెక్టర్, అదనపు జిల్లా న్యాయమూర్తి

నవతెలంగాణ-నాగార్జునసాగర్

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్‌ను ఆదివారం అధిక సంఖ్యలో పర్యటకులు సందర్శించారు. దీంతో సాగర్లో సందర్శకుల సందడి నెలకొంది. తెలంగాణ రాష్ట్రం నుండి పలు జిల్లాల నుంచి పాఠశాల విద్యార్థులు, పలు రాష్ట్రాల నుండి పర్యాటకులు సందర్శించారు. నల్గొండ జిల్లా మిర్యాలగూడ డివిజన్ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, సిద్దిపేట జిల్లా అదనపు జిల్లా న్యాయమూర్తి మిలాన్ కాంబ్లే కుటుంబ సమేతంగా సందర్శించారు. ఆదివారం అధిక సంఖ్యలో పర్యాటకులు నాగార్జునసాగర్ కి రావడంతో లాంచి స్టేషన్, నాగార్జునకొండ మ్యూజియం, నాగార్జునసాగర్ డ్యాం పరిసర ప్రాంతాలు, బుద్ధ వనం లో పర్యాటకులు సందడి చేశారు.

దామరచర్లలో సీపీఐ(ఎం), సీపీఐ ఆధ్వర్యంలో నిరసన

నవతెలంగాణ-దామరచర్ల



బీఆర్ అంబేద్కర్‌పై అమిత్ షా అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ సీపీఐ(ఎం), సీపీఐల ఆధ్వర్యంలో ఆదివారం దామర చర్లలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయా పార్టీల నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షాను వెంటనే మంత్రివర్గం నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వినోద్, సీనియర్ నాయకులు పాపానాయక్, సీఐటీయూ కార్యదర్శి దయానంద్, శుభాని, ఖాజా మొయినుద్దీన్, సీపీఐ కార్యదర్శి లింగా నాయక్ తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో ఘనంగా మాసకల్యాణం

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ పట్టణంలోని శ్రీ రామలింగేశ్వరస్వామి దేవాలయంలో మాస శివరాత్రి సందర్భంగా శ్రీ పార్వతి సహిత శ్రీరామలింగేశ్వర స్వామి 118వ మాస కల్యాణం ఆలయ ప్రధాన అర్చకులు జిగురు లక్ష్మీ నర్సింహమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దేవాలయం చైర్మెన్ ఉప్పల రమేష్, ధర్మకర్తలు కొండ వెంకన్నగౌడ్, చెన్న చంద్రశేఖర్‌నేత, మాజీచైర్మెన్ కొండ జానయ్యగౌడ్, వీరవెల్లి శ్రీధర్, గుండా వెంకటేశ్వర్లు, కోటగిరి శ్రీనివాస్, దేవరశెట్టి శ్రీనివాస్, కోటగిరి శంకర్, పందాల సైదులుగౌడ్, వీర్లపాటి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.

రాగ్యా నాయక్ 23వ వర్ధంతి

నవతెలంగాణ-తిరుమలగిరి సాగర్

మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో ధీరావత్ రాగ్యా నాయక్ 23వ వర్ధంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మండల ఉపాధ్యక్షులు జటావత్ లాలు నాయక్ మాట్లాడుతూ మన గిరిజన నాయకులు స్వర్గీయ రాగ్యా నాయక్‌ను స్మరించుకోవడం చాలా గర్వంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ యువజన కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఉపాధ్యక్షులు మేరావత్ మునినాయక్, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు బాలు నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బొమ్ము సాయి నాయుడు, యువజన కాంగ్రెస్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు రాజు సూరి, యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి హరి నాయక్, మండల నాయకులు హచ్చు నాయక్, పాండు రంగా, కొండల్, నరేష్, లాలు, శ్రీను, చెర్కు యాదగిరి పాల్గొన్నారు.

న్యూ ఇయర్ వేడుకలను ప్రశాంతంగా జరుపుకోవాలి

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

న్యూ ఇయర్ వేడుకలను ప్రజలు, యువకులు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని కొండమల్లేపల్లి ఎస్సై రామ్మూర్తి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాల మేరకు హెచ్చరికలు జారీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ న్యూ ఇయర్ వేడుకలను ప్రజలు రోడ్ల పైన జరుపుకోకుండా ఇంటి వద్దనే ఉండి జరుపుకోవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం దుకాణాలకు 31 రాత్రి 12 గంటల నుంచి ఒంటి గంట వరకు అనుమతి ఉన్నదని ప్రజలు యువకులు ఎవరూ మద్యం సేవించి వాహనాలను నడపరాదన్నారు. ప్రజలందరూ కూడా పోలీసులు సూచించినటువంటి 31 నియమ నిబంధనలు పాటిస్తూ న్యూ ఇయర్ వేడుకలను జరుపుకోవాలని అన్నారు.

అభిలాష్ నాయక్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-డిండి

దేవరకొండ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత నేనావత్ బాలు నాయక్ తనయుడు నేనావత్ అబభిలాష్ నాయక్ పుట్టినరోజు సందర్భంగా డిండి మండల కేంద్రంలో ఆదివారం స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో పేషంట్ లకు పండ్లు, బ్రేడ్స్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో డిండి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గడ్డమీది సాయి, ఉపాధ్యక్షులు ఎలిమినేటి వెన్నెల, ప్రధాన కార్యదర్శి మీసాల రజినీకాంత్, మండల సీనియర్ నాయకులు పొలం లక్ష్మణ్, వావిల్లా సలయ్య బాల్మూరి సాయిబాబు, శ్రీనివాస్ గౌడ్, యం.ఎ. కలిమ్, పోషాలు, పోల వెంకటేష్, మైనార్టీ నాయకులు, ఖాదర్, ఉమర్, కయ్యూమ్, బాలయ్య అవేజ్, కిట్టు, బాబా, దిలీప్, చక్రపాణి, అసిఫ్, అనిల్, రఘుమారెడ్డి పాల్గొన్నారు.

నూతన గృహప్రవేశ మహోత్సవంలో పాల్గొన్న బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్

నవతెలంగాణ-పెద్దవూర

మండల కేంద్రంలో కర్నాటి వినోద్ రెడ్డి, ప్రమోద్‌రెడ్డి నూతన గృహప్రవేశ మహోత్సవంలో ఆదివారం బుసిరెడ్డి ఫౌండేషన్ చైర్మెన్ పాండు రంగారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి సాగర్ మండలం మాజీ వైస్ యంపిపి యడవల్లి దిలీప్ రెడ్డి, తాజా మాజీ నెల్లికల్ సర్పంచ్ పమ్మి జనార్దన్ రెడ్డి, మాజీ సొసైటీ కోపరేటివ్ నాగెండ్ల కృష్ణారెడ్డి,పెద్దవూర తాజా మాజీ సర్పంచ్ నడ్డి లింగయ్య యాదవ్, నందికొండ మున్సిపాలిటీ 6వ వార్డు కౌన్సిలర్ ఆదాసు జ్యోతి విక్రం, పల్ రెడ్డి లక్ష్మారెడ్డి, కేవీబిఆర్ యువసేన నాయకులు రవీందర్ రెడ్డి, ఉదయ్ కిరణ్, మేకల అనిల్, డైమండ్ బ్రదర్స్, కోటి యాదవ్, సైదులు, సక్రు నాయక్, నెల్లికల్, బ్రహ్మాంమురళి, గజ్జల నాగార్జున రెడ్డి, ఇస్రం లింగస్వామి, పోలోజు రమేష్ చారి, కున్ రెడ్డి సంతోష్ రెడ్డి, పాశం శ్రీనివాస రెడ్డి తదితరులు పాల్గొన్నారు.





పద్మశాలీల అభివృద్ధికి కృషి: ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ

పద్మశాలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించి వారి అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం పట్టణ పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో కుండల బజార్‌లోని మార్కెండేయ ఫంక్షన్‌హాల్‌లో పద్మశాలి సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్యే ఆవిష్కరించి మాట్లాడారు. పట్టణంలో పద్మశాలి సంఘం నూతన భవనానికి త్వరలో భూమిని కేటాయించి, మార్కెండేయ స్వామి గుడికి స్థలాన్ని కేటాయించి నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, సంఘం కన్వీనర్ బావండ్ల పాండు, రామాప్రసాద్, మిర్యాల కృష్ణయ్య, యర్రమాద రాములు, రాపోలు వెంకటేశ్వర్లు, కౌన్సిలర్ చిలుకూరు సక్కుబాయి, సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, నాయకులు హన్మంతరెడ్డి, బంటు వెంకటేశ్వర్లు, చెరుపల్లి చంద్రమౌళి, చిలుకూరి బాలు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం

- బూడిద పాలైన ధాన్యం డబ్బులు రూ.3.80లక్షలు



నవ తెలంగాణ-ఆత్మకూరు ఎస్

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం అయి రూ.3.8 లక్షల నగదు కాలి బూడిదైన ఘటన మండల పరిధిలోని కాశీ గూడెంలో శివారు తేట్టెకుంట తండాలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన బాదావత్ రాంకోటి పూరిల్లు దగ్ధమైంది. విద్యుత్ మెయిన్ వైరు నుండి వచ్చే సర్వీస్ వైరు తేలిందని అందువలన షార్ట్ సర్క్యూట్ సంభవించి అగ్ని ప్రమాదం జరిగిందని తెలిపారు. ఫైర్ ఇంజన్ సమయానికి రాకపోవడంతో పరిసర ప్రాంతాలవారు మంటలు ఆర్పారు. ఈ అగ్ని ప్రమాదంలో వరి ధాన్యం అమ్మిన నగదు రూ.3 లక్షల 80 వేల నగదు, ఇంట్లో సామాగ్రి, పత్రాలు, రాంకోటి కుమారులు ప్రవీణ్ నవీన్ కుమార్తె దివ్యల సర్టిఫికెట్లు మొత్తం పూర్తిగా దగ్ధమైనట్టు తెలిపారు. ఈ ప్రమాదంలో సుమారు ఆరు లక్షల వరకు నష్టం జరిగిందని స్థానికులు చెబుతున్నారు.

వ్యవసాయ పనుల్లో ఎమ్మెల్యే సామేలు

నవతెలంగాణ-తిరుమలగిరి



తుంగతుర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే మందుల సామేలు వ్యవసాయ సీజన్ వస్తే రైతుగా పొలంలో పనులు చేస్తుంటారు. ఎమ్మెల్యే సామెలు వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వారు కనుక వ్యవసాయం అంటే చాలా మక్కువ. రాజకీయాలలో, ప్రజా సేవలలో నియోజకవర్గ అభివృద్ధిలో ప్రజలకు పూర్తిస్థాయిలో న్యాయం చేస్తూనే తనకెంతో మక్కువైన వ్యవసాయ పనులను రాజీ పడకుండా చేస్తుంటారు. అందులో భాగంగా ఆదివారం తన సొంత గ్రామమైన ధర్మారంలోని తన వ్యవసాయ క్షేత్రంలో కూలీలతో కలిసి వ్యవసాయ పనులు చేశారు. ట్రాక్టర్‌తో పొలం దున్ని, పారతో ఎత్తు పల్లాలను చదును చేసి, వరి నారు కట్టలను కూలీలకు అందజేస్తూ సాధారణ రైతు వలె కూలీలతో కలిసి వ్యవసాయ పనుల్లో నిమగ్నమయ్యారు.

అమిత్‌షాను వెంటనే భర్తరఫ్ చేయాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

రాజ్యాంగాన్ని ధ్వంసం చేయాలనే ఆర్ఎస్ఎస్, బీజేపీ కుట్రలో భాగంగానే కేంద్ర హోంమంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేశారని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి విమర్శించారు. ఆదివారం స్థానిక హైటెక్ బస్టాండ్ పక్కన గల శ్రీ లక్ష్మీ ఫంక్షన్ హాల్‌లో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కొలిశెట్టి యాదగిరిరావు అధ్యక్షతన జరిగిన జిల్లా విస్తృతస్థాయి సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ఆర్ఎస్ఎస్ భావజాలంతో రాజ్యాంగాన్ని ధ్వంసం చేసి మనువాదాన్ని ప్రవేశపెట్టాలని చూస్తుందని ఆరోపించారు. రాజ్యాంగం మీద ప్రమాణం చేసి రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న హోంమంత్రి పార్లమెంటు సాక్షిగా అంబేద్కర్‌ని అవమానపరిచే విధంగా వ్యాఖ్యానించడం దుర్మార్గమన్నారు. హోం మంత్రి అమిత్ షాను వెంటనే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. బిజెపి పాలనలో దేశంలో ప్రజాస్వామ్యం ఖూనీ అవుతుందని మండిపడ్డారు. ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో చేస్తున్న జమిలి ఎన్నికల మూలంగా రాష్ట్రాల హక్కులను హరించివేస్తుందని అన్నారు. కులమత విశ్వాసాల పేరుతో ప్రజల మధ్య



వైశ్యామ్యాలు సృష్టిస్తూ పాలను కొనసాగిస్తుందన్నారు. మతోన్మాదానికి మూఢ విశ్వాసాలకు మనువాద సిద్ధాంతానికి వ్యతిరేకంగా అంబేద్కర్ పోరాడినందునే కావాలని బీజేపీ ఇలాంటి వ్యాఖ్యలు చేస్తుందని విమర్శించారు. అంబేద్కర్‌ని అవమానపరిచే విధంగా మాట్లాడిన అమిత్‌షా వ్యాఖ్యలను ఖండిస్తూ అభ్యుదయవాదులు ప్రజాస్వామ్యవాదులు కార్యక్రమాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని చెప్పిన ప్రభుత్వం ఇంకా అందరికీ అందించలేదన్నారు. సర్వే పారదర్శకంగా ఉండాలని అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామాల్లో ఇందిరమ్మ ఇల్లు సర్వే చేస్తున్న వారికి యాప్ లో అప్లోడ్ చేసే సందర్భంగా వస్తున్న సమస్యలను పరిష్కారం చేయాలని పేర్కొన్నారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు నిర్వహించడం కోసం పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ పార్టీ అభివృద్ధి కోసం ప్రతి ఒక్క పార్టీ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నేమ్మాది వెంకటేశ్వర్లు, ములకలపల్లి రాములు,నాగారపు పాండు, కోట గోపి,చెరుకు ఏకలక్ష్మి జిల్లా కమిటీ సభ్యులు మేకనబోయిన శేఖర్, జే.నరసింహారావు,వీరబోయిన రవి,పులుసు సత్యం,కందాల శంకర్ రెడ్డి,బూర శ్రీనివాస్, పల్లె వెంకటరెడ్డి,షేక్ యాకూబ్ బ్రహ్మం, పాండు నాయక్, వట్టేపు సైదులు,అనంత ప్రకాష్,మిట్టగడుపుల ముత్యాలు, బెల్లంకొండ వెంకటేశ్వర్లు బెల్లంకొండ సత్యనారాయణ,ధనియాకుల శ్రీకాంత్, కొప్పుల రజిత, జూలకంటి విజయలక్ష్మి, బచ్చలకూరి స్వరాజ్యం తదితరులు పాల్గొన్నారు.

మట్టి తోలకాలను అడ్డుకున్న గ్రామస్తులు



- జేసీబీ, రెండు టిప్పర్లను సీజ్ చేసిన అధికారులు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని కూచిపూడి గ్రామ శివారులో డంపింగ్ యార్డ్‌లో ఉన్న ప్రభుత్వ స్థలంలో అక్రమంగా ఎలాంటి అనుమతులు లేకుండా మట్టితోవ్వకాలను చేపట్టడంతో కూచిపూడి గ్రామస్తులు ఆదివారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు వాహనాల ముందు ఆందోళన వ్యక్తం చేసి మాట్లాడారు. మండల పరిధిలోని కూచిపూడి గ్రామ రెవెన్యూ సర్వేనెంబర్ 542- 548 వరకు ఉన్న ప్రభుత్వ స్థలంలో అక్రమంగా మైనింగ్ చేపడుతున్నారు. మట్టిని వెంచర్లకు విక్రయిస్తున్నారు. అంతేకాకుండా ఇటు పైకి ఉన్న పొలాల వద్దకు రైతులను పోనివ్వకుండా మీకు దారి లేదు అని వారిని బెదిరిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వ స్థలంలో అక్రమంగా మట్టి తవ్వకాలు అధికార పార్టీ అండదండలతో జరుగుతుందని ఆరోపించారు. విషయం తెలుసుకున్న అధికార పార్టీ నాయకులు అక్కడికి చేరుకుని వారితో వాగ్వాదం చేశారు. మట్టిని అభివృద్ధి పనులకు ఉపయోగిస్తున్నామని వారు వాదించారు. ఏమి చేసుకుంటారో చేసుకో ఉండి అన్ని పర్మిషన్లు తీసుకుని వస్తామని తెలిపి వెళ్లారు. అనంతరం పోలీసులు, రెవెన్యూ అధికారులు ఆర్ఐ శశిధర్ రావు, రాజేష్‌లు ఘటనా స్థలానికి చేరుకుని పంచనామా చేసి జేసీబీ రెండు టిప్పర్లను సీజ్ చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శెట్టి రమేష్, ముత్యం సతీష్,శెట్టి వెంకట నారాయణ, శెట్టి చంద్రయ్య,శెట్టి సత్యనారాయణ, శెట్టి గోపి,వట్టెం తిరుపతయ్య, పెరుమాళ్ళ మట్టయ్య, దేవయ్య కొండల్ రావు,సురేష్,నరేష్, విజయ్ రావు, మోహన సాయి, శివ, వెంకటేశ్వర్లు, భాను తదితరులు పాల్గొన్నారు.

సాధారణ నాయకుల్లా.. ప్రజలతో మమేకమై

నవతెలంగాణ-తిరుమలగిరి



భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేలు తిరుమలగిరిలో చౌరస్తాలో చాయ్ తాగుతూ సందడి చేశారు. ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే సామెల్ అంటే సాదాసీదా నాయకులు అని అంటారు. ఎక్కడికి వెళ్ళినా ప్రజలతో మమేకమై పోతారని పేరు ఉంది. ఒక సామాన్య పౌరులుగా తిరుమలగిరి చౌరస్తాలో చాయ్ తాగి స్థానికులతో మాట్లాడారు. టీ స్టాల్ యజమాని కాలియా బాయ్‌తో మాట కలిపారు. ఎంపీ, ఎమ్మెల్యే టీ కొట్టు వద్దకు రాగానే అక్కడ ఉన్న వారంతా సెల్ఫీలతో సందడి చేశారు. ఎంపీ చాముల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే మందుల సామేలు మరోసారి ప్రజల్లో ఉండే నాయకులని అనిపించుకున్నారు.

'యువత స్వశక్తితో ఎదగాలి'

నవతెలంగాణ-సూర్యాపేట



యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వశక్తితో ఎదగాలని బీఆర్ఎస్ జిల్లా నాయకులు గండూరి కృపాకర్ అన్నారు. ఆదివారం స్థానిక 45 వార్డులో నిర్వాహకులు చెరుకుపల్లి నాగరాజు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీ షాపును ఆయన ప్రారంభించి మాట్లాడారు. యువతతో పాటు చదువుకున్న నిరుద్యోగులు స్వయం ఉపాధి రంగాల వైపు మొగ్గు చూపాలన్నారు. అత్యాధునిక టెక్నాలజీ తో మంచి క్వాలిటీతో ఫ్లెక్సీలు డిజైన్ చేసి సమయానికి అందించాలన్నారు. స్వశక్తితో ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఫ్లెక్సీ షాపు 24 గంటలు అందుబాటులో ఉంటుందని దీనిని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. నూతనంగా ప్రారంభించిన నిర్వహకులకు అన్ని లాభాలు చేకూరాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కనుకు రేణుక, ఇస్మాయిల్, రవ్వ రాంబాబు, రేణుక, ఉపేందర్, అనిల్, శశి కుమార్, సైదులు, శంకర్, గణేష్ పాల్గొన్నారు.

గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



గ్రంథాలయాలు ఆధునిక దేవాలయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మెన్ వంగవీటి రామారావు మున్సిపల్ వైస్ చైర్మెన్ కోతి సంపత్ రెడ్డి అన్నారు. ఆదివారం పట్టణంలోని టౌన్ హాలు నందు గ్రంథాలయంలో చదువుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సంపాదించిన యువతి యువకులను సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తదుపరి ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేయడమే కాకుండా పరీక్షల నిర్వహించి ఉద్యోగాలు భర్తీ చేసింది అన్నారు. రాబోయే రోజుల్లో ప్రభుత్వ ఉద్యోగాలు పోటీ పరీక్షలు కోసం చదివే వారికి కావలసిన పుస్తకాలను గ్రంథాలయాలు అందుబాటులో ఉంచుతామన్నారు. హుజూర్నగర్ పట్టణలో నిర్మిస్తున్న నూతన గ్రంథాలయం పూర్తి కావస్తుందని త్వరలో ప్రారంభిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్ పలువురు ఉద్యోగులు గ్రంథలయ అధికారి శ్రీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇండియా త్రోబాల్ జట్టులో కొత్తూరు వాసి

నవతెలంగాణ-చింతలపాలెం

ఇండియా త్రో బాల్ జట్టుకు మండల పరిధిలోని కొత్తూరు గ్రామ వాసి ఆడటము జరిగిందని కొత్తూరు గ్రామస్థులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇండియా-శ్రీలంక దేశాలకు తమిళనాడు వేదికగా ఆదివారం జరిగిన త్రోబాల్ ఆటలో భారత మహిళా జట్టు ఘన విజయం సాధించింది. ఇండియా జట్టుకు చింతలపాలెం మండల పరిధిలోని కొత్తూరు గ్రామానికి చెందిన అన్నపురెడ్డి లిషిత రెడ్డి ఎంపికై ఇండియా తరపున ఆడి విజయానికి కారణమైంది. ఇండియా తరపున ఆడి గెలిచినందుకు కుటుంబ సభ్యులు, గ్రామస్తులు అభినందించారు. ఈమె విద్యాభ్యాసం 1 నుండి 10 వ తరగతి వరకు సీతా మెమోరియల్ స్కూల్ నందు, ఇంటర్ హైద్రాబాద్ కొండపూర్ లోని శ్రీ చైతన్య కళాశాల నందు, బీ టెక్ మేడ్చల్ జిల్లాలోని సిఎంఆర్ కళాశాల నందు ప్రస్తుతం విద్యాభ్యాసం కొనసాగిస్తున్నది. కాలేజ్ తరపున ఎంపికై భారత జట్టు కు ఆడింది. చిన్నప్పటి నుండి త్రో బాల్ పై ఎక్కువ ఆసక్తి చూపిందని, తల్లి దండ్రులు అన్నాపురెడ్డి గోవర్ధన్ రెడ్డి, శిల్ప తెలిపారు. ఇండియా తరపున ఆడి గెలిచినందుకు చాలా గర్వ కారణంగా ఉందన్నారు.



విద్యార్థి ఉద్యమాలకు దిక్సూచి ఎస్ఎఫ్ఐ

- రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ
- జిల్లా వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలు

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యార్థి ఉద్యమాలకు దిక్సూచి పోరాటాల దిక్సూచి, వేగుచుక్క ఎస్ఎఫ్ఐ అని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. ఆదివారం స్థానిక 60 అడుగుల రోడ్డులో ఉన్న పలు కళాశాలల వసతి గృహలలో నిర్వహించిన ఎస్ఎఫ్ఐ 55వ ఆవిర్భావ వేడుకలలో భాగంగా స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం, అనే నినాదంతో ఉన్న జెండాను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. 1970 డిసెంబర్ నెలలో ఎస్ఎఫ్ఐ కేరళ రాష్ట్రంలోని త్రివేండ్రంలో ఏర్పడిందన్నారు. విద్యార్థుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఎన్నో విజయాలు సాధిస్తూ పోరాటాలను కొనసాగిస్తూ భారత దేశంలో అతిపెద్ద విద్యార్థి సంఘం గా అవతరించిందన్నారు. అందరికీ విద్యా ఉపాధి అవకాశాలకై శాస్త్రీయ విద్యే లక్ష్యంగా ఎస్ఎఫ్ఐ పోరాడుతుందన్నారు. ఈ క్రమంలో అరాచక శక్తుల కుట్రలో భాగంగా ఎందరో ఎస్ఎఫ్ఐ విద్యార్థి నాయకులు హత్యగావించబడి అమరులయ్యారన్నారు. వారి త్యాగాల స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తుందన్నారు. కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం పేరుతో విద్యను కాషాయకరణ చేసే కుట్ర పన్నుతుందని విమర్శించారు. దీన్ని విద్యార్థులు తిప్పి కొట్టి లౌకిక తత్వాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చారు.ప్రైవేట్ కార్పొరేటు విద్యాసంస్థలను ప్రోత్సహిస్తూ ప్రభుత్వ విద్య రంగాన్ని తీవ్రంగా దెబ్బతీసే కుట్ర కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రెండూ



చేస్తున్నాయన్నారు.తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరించడంలో విఫలమైందన్నారు. స్కాలర్‌షిప్స్ ఫీజ్ రీయింబర్స్మెంట్ బకాయిలు ఉండటం తో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురౌ తున్నరన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. తక్షణమే బకాయిల విడుదల చేయాలన్నారు. సంక్షేమ వసతి గృహలకు గురుకులాలకు పక్కా భవనాలను ఏర్పాటు చేయాలనీ డిమాండ్ చేశారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం కావస్తున్న ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రానికి విద్యశాఖ మంత్రి లేకపోవడం సిగ్గుచేటన్నారు. విద్యా రంగం పై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమను విడిచి విద్యారంగానికి అధిక నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. పేద బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులకు నాణ్యమైన ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలని ప్రభుత్వ విద్యను యూనివర్సిటీలను కాపాడాలన్నారు. విద్యారంగాన్ని కాపాడుకోవడం కోసం విద్యార్థి అమరవీరుల స్ఫూర్తితో మరిన్ని ఉద్యమాలు పోరాటాలకు ఎస్ఎఫ్ఐ సిద్ధమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్, అక్కినపల్లి వినయ్, మనోహర్, రఘు, గోపి, వేణు అరవింద్, మనీష, స్వాతి కళ్యాణి, సౌజన్య, స్వప్న పాల్గొన్నారు.

సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- లోన్స్ యాప్ ద్వారా అప్పు.. ప్రాణాలకు ముప్పు: సీఐ శ్రీను నాయక్

నవతెలంగాణ-తుంగతుర్తి



సైబర్ నేరగాళ్ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల చూపే మోసపూరిత ఆశలకు గురికారాదని, లోన్ యాప్స్ ద్వారా అప్పు.. మీ ప్రాణాలకు ముప్పు అని తుంగతుర్తి సీఐ శ్రీను నాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం అనేక రకాలుగా సైబర్ నేరగాళ్ల ప్రజలను మోసం చేయడం జరుగుతుందని, సోషల్ మీడియాలో యాడ్స్ చూసి మోసపోవదన్నారు. మీరు పెట్టుబడి పెట్టండి మీ బంధుమిత్రులతో పెట్టుబడి పెట్టించి అధిక లాభాలు పొందండి అంటూ ఆశ చూపించే చైన్ ఇన్వెస్ట్మెంట్ మోసపూరితమైనదని గ్రహించాలన్నారు. సైబర్ నేరాలపై 1930కి లేదా డయల్ 100కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పండుగలకు షాపింగ్ చేసే సమయంలో ఇచ్చే లాటరీ కూపన్లలో వ్యక్తిగత వివరాలు ఇవ్వొద్దని సీఐ సూచించారు. లాటరీ కూపన్‌లో నమోదు చేసే ఫోన్ నెంబరు,మెయిల్ ఐడీ వంటి వ్యక్తిగత వివరాలు సైబర్ నేరగాళ్ల చేతికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించారు.ఎవరైనా ఈ తరహా మోసాల బారినపడితే 1930 కి ఫోన్ చేయాలని అన్నారు. పార్ట్ టైం జాబ్ ఇస్తామని, లాటరీ వచ్చింది అనో, గిఫ్ట్ వచ్చిందనో, కేవైసి అప్డేట్ చేయాలని చెప్పి సైబర్ నేరగాళ్లు పర్సనల్ డీటెయిల్స్ తీసుకొని డబ్బు కాజేస్తున్నారు. ఆన్లైన్ సైబర్ నేరగాళ్ల మోసాల్లో పడకుండా అప్రమత్తంగా ఉండడం అవశ్యకం అని సీఐ శ్రీను నాయక్ తెలిపారు. సైబర్ నేరాలపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని పోలీసులకు ఆదేశాలు ఇవ్వడం జరిగింది అని సీఐ తెలిపారు.

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు

నూతన సంవత్సర వేడుకల పేరుతో ఇతరులకు అసౌకర్యం కల్పించినా, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తప్పవని సీఐ శ్రీను నాయక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ముందస్తుగా పోలీసు శాఖ తరుపున పౌరులందరికి, నూతన సంవత్సర హార్దిక శుభాకాంక్షలు తెలిపి మాట్లాడారు. న్యూఇయర్ సందర్భంగా ప్రజా భద్రతను, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని పోలీస్ శాఖ ప్రజలందరికీ ఒక ప్రత్యేక విజ్ఞప్తి చేస్తున్నది అన్నారు. నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకుండా అన్ని జాగ్రతలు తీసుకోవడం జరుగుతుందన్నారు. నూతన సంవత్సర వేడుకల పేరుతో ఎవరైనా బహిరంగ ప్రదేశాల్లో ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా రోడ్లపై న్యూసెన్స్ చేసినా, లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం తప్పనిసరి అని అన్నారు.



ఖరారు కాని పెద్దగట్టు పాలక వర్గం

- జాతర తేదీ ప్రకటించిన ఎండోమెంట్
- కనీస సమాచారం ఇవ్వలేదంటున్న కులపెద్దలు, మాజీ చైర్మెన్లు
- సమీపిస్తున్న జాతర.. ప్రారంభం కాని పనులు

నవతెలంగాణ-సూర్యాపేట

మరో 48 రోజుల్లో ప్రారంభం కానున్న శ్రీ లింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర నిర్వహణ కోసం నేటికీ కూడా పాలకవర్గం ఖరారు కాలేదు. జాతర నిర్వహణ గురించి తమకు సమాచారం ఇవ్వకుండా అధికారులు తేదీలు ప్రకటించారని యాదవ కుల సంఘం వారసత్వ హక్కు దారులు, మాజీ చైర్మన్లు మండి పడుతున్నారు. పాలక వర్గం లేకుండా, అంతా అధికారులే నిర్వహించడమేంటని అని ప్రశ్నిస్తున్నారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో సమ్మక్క సారక్క జాతర తర్వాత రెండవ అతి పెద్ద జాతరగా ప్రసిద్ధి గాంచిన సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీలింగమంతుల స్వామి పెద్దగట్టు జాతర నిర్వహణ తేదీలు ఖరారైన విషయం తెల్సిందే. ఫిబ్రవరి 16 తేదీ నుండి 20 వరకు పెద్దగట్టు జాతర నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 2న రాత్రి 11గంటలకు పెద్దగట్టుపై దిష్టిపూజ నిర్వహిస్తారు. ఫిబ్రవరి 16 న రాత్రి గంపల ప్రదర్శన, 17 న బోనాల సమర్పణ, ముద్దెర పూలు, 18న చంద్రపట్నం స్వామివారి కల్యాణం 19న నెలవారం దేవరపెట్టె కేసారం తరలింపు, 20న జాతర ముగింపు కార్యక్రమం ఉంటుంది. దేవాలయానికి గతంలో 16 ఎకరాల భూమి మాత్రమే ఉండేది.కానీ కొద్దిగా అన్యాక్రాంతం అయినా తర్వాత ప్రస్తుతం ఎన్ని ఎకరాల భూమి ఉందో తెలియని పరిస్థితి నెలకొంది. ఈ నేపథ్యంలో జాతర నిర్వహణ కోసం అదనంగా రైతులు, భూమి హక్కుదారుల నుండి వారం రోజులు అద్దె ప్రాతిపదికన భూములు తీసుకుని వినియోగించు కోవాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అధికారులకు సూచించారు.దీంతో రెవెన్యూ, మున్సిపల్ అధికారులు దాదాపుగా 70 ఎకరాలకు పైగా భూమిని జాతర నిర్వహణ కోసం సేకరిస్తున్నారు. ఇదిలావుండగా జాతర నిర్వహణ,ఏర్పాట్ల గురించి తమకు అధికారులు ఎలాంటి సమాచారం ఇవ్వడం లేదని కుల సంఘ నాయకులు, గట్టు మాజీ చైర్మన్లు వారి తీరుపై మండిపడుతున్నారు.

జిల్లా అధికారుల సందర్శన..

కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్, ఎస్పీ సన్ ప్రీత్ సింగ్, రాష్ట్ర టూరిజం శాఖ చైర్మెన్ పటేల్ రమేష్ రెడ్డిలతో పాటు ఎండోమెంటు, రెవెన్యూ, మున్సిపల్, పంచాయతీ రాజ్ తదితర విభాగాల అధికారులు దేవాలయాన్ని సందర్శించిన విషయం తెల్సిందే. ఏర్పాట్లకు సంబంధించి నివేదికలు రూపొందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించగా కొన్ని శాఖల వారు నివేదికలు సమర్పించారు. ఇక జాతర నిర్వహణ,ఏర్పాట్ల గురించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి 10 కోట్లు మంజూరు చేయిస్తానని రమేష్ రెడ్డి వెల్లడించారు. వీరి సందర్శన సమయాల్లో కులస్తులు, మాజీ చైర్మన్లు, వివిధ పార్టీలో ఉన్న యాదవ నాయకులు కూడా లేకపోవడం గమనార్హం.

పాలకవర్గ నియామకం సాగదీత..

జాతర ప్రారంభానికి ఆరు నెలల ముందుగానే పాలక వర్గం ప్రకటించాల్సి ఉంది. జాతర తేదీలు ఖరారైనా పాలకవర్గ ప్రకటన వెలువడలేదు. చైర్మెన్ గిరి కోసం పదిమంది పోటీ పడడమే జాప్యానికి కారణం అని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ప్రధానంగా ఈ పదవి కోసం పోలేబొయిన నరేష్, కోడి శివ, కోడి సైదులు యాదవ్, పోలెబోయిన నర్సయ్య యాదవ్‌తో పాటు మరి కొంతమంది పోటీ పడుతున్నారు. కాగా అనూహ్యంగా మరో ఇద్దరి పేర్లు తెరపైకి వచ్చినట్లు తెలుస్తోంది. జనవరిలో పాలకవర్గ ప్రకటన వెలువడే అవకాశాలు ఉన్నట్లు తెలిసింది.అందుకు సంబంధించిన కమిటీ సభ్యుల పేర్ల ప్రతిపాదన కూడా దేవాదాయ ధర్మాదాయ శాఖా కు అందినట్లు సమాచారం.ఈ క్రమంలో చైర్మన్‌గా ఎవరి పెరు వెలువడుతుందో అనే ఉత్కంఠ జిల్లాలో నెలకొంది.

అభివృద్ధే లక్ష్యంగా పనిచేస్తున్న సామేలు

- పలుమార్లు సీఎంతో నియోజకవర్గ అభివృద్ధిపై చర్చ
- అన్ని శాఖల మంత్రులతో సత్సంబంధాలు
- ఇప్పటికే అనేక అభివృద్ధి పనులు ప్రారంభం



నవతెలంగాణ-నూతనకల్

మలిదశ ఉద్యమకారుడు గత 23 ఏండ్లుగా నియోజకవర్గ ప్రజల మధ్య గడుపుతూ ప్రజాసమస్యల పట్ల అవగాహన కలిగిన మందుల సామెలును కాంగ్రెస్ పార్టీ ఆదరించి నియోజకవర్గ అభ్యర్థిగా పార్టీ టికెట్ ఇస్తే ప్రజలు నియోజకవర్గం ఏర్పడిన నాటి నుండి నేటి వరకు రాని అత్యధిక భారీ మెజార్టీ ఓట్లతో గెలిపించి చరిత్రను సృష్టించారు. గెలిపించిన ప్రజల రుణం తీర్చుకోవడం కోసం వారికి ఇచ్చిన హామీలను అమలు పరచడం కోసం అనునిత్యం అభివృద్ధి కోసం ప్రయత్నిస్తున్న సామెల్‌ను ప్రజలు అభినందిస్తున్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి పలుమార్లు సీఎంతో చర్చ

గత పాలకుల పాలనలో అన్ని రంగాలలో నియోజకవర్గం వెనకబడి ఉన్న విషయాన్ని గమనించిన ఎమ్మెల్యే సామేలు సీఎం రేవంత్ రెడ్డి తో అనేక సార్లు కలిసి ఇక్కడ ఉన్న సమస్యలపై చర్చించి పరిష్కారం కోసం అనేక ప్రయత్నాలు చేశారు. ప్రయత్నాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన ఇంటిగ్రేటెడ్ స్కూళ్ల ఈ సంవత్సరం 19 కేటాయిస్తే మంత్రుల నియోజకవర్గంతో పాటు తుంగతుర్తి నియోజకవర్గానికి సీఎం ఇంటెగ్రేటెడ్ స్కూలు ఇవ్వడం సీఎం దగ్గర ఎమ్మెల్యేకు ఉన్న అనుబంధానికి నిదర్శనమని ప్రజల అభిప్రాయ పడుతున్నారు. తిరుమలగిరి మండల కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల కోసం రూ.300 కోట్ల నిధులు కేటాయింపు పనుల ప్రారంభానికి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేశారు. మోత్కూర్‌లో బస్సు డిపో ఏర్పాటు చేయడం జరిగింది. అడ్డగూడూరు మండలం రేపాక గ్రామంలో సర్వేనెంబర్ 165లో కల185 ఎకరాలలో ఎంఎస్ఎంఈ ఇండస్ట్రియల్ పార్కు కొరకు నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. వ్యవసాయ సాగునీటి కోసం నియోజకవర్గ పరిధిలో రూ.21 కోట్ల వ్యయంతో వర్ధమానుకోట లక్ష్మీదేవి కాల్వ, తాటిపాముల కోటమర్తి, మూసీ నదిపై చెక్ డ్యాముల నిర్మాణానికి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. అడ్డగూడూరులో ప్రభుత్వ ఐటిఐ కళాశాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఇవేకాక సీఎంతో అనేకసార్లు చర్చించి ఎన్నో అభివృద్ధికి నిధులను నియోజకవర్గానికి మంజూరు చేసిన ఘనత సామెల్యే దక్కింది. వివిధ శాఖ





మంత్రులతో అభివృద్ధి పథంలో రోడ్డు భవనాలు నిర్మాణాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తో 32 కోట్ల వ్యయంతో తిమ్మాపురం నుండి నూతనకల్ మండల కేంద్రం వరకు రోడ్డు పనుల ప్రారంభం నిర్మాణానికి నిధులు సరిపోకపోతే అధిక నిధులు కేటాయింపు కోసం ప్రతిపాదనలు చేసినట్లు పేర్కొన్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన మద్దిరాల, నాగారం, అడ్డగూడూరు మండలాలకు ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాల నూతన భవన నిర్మాణానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కొడకండ్ల వద్ద బయ్యన్న వాగు నుండి మామిడాల శివారులో కల కేతిరెడ్డి కాలువను పునర్నిర్మాణం కోసం రూ.13 కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కాలువ మామిడాలగో, కుంటపల్లి, మద్దిరాల నుండి పాలేరు వాగులో కలుస్తుందని అన్నారు. శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క సహాయంతో నియోజకవర్గ పరిధిలో 9 అంగన్వాడీ కేంద్రాలకు నూతన భవన నిర్మాణం కోసం ఒక కోటి ఎనిమిది లక్షల రూపాయలు మంజూరు చేయించినట్లు తెలిపారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహయ్య సహకారంతో నియోజకవర్గ కేంద్రంలో గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో ఉన్న ఆస్పత్రిని వంద పడకల ఆసుపత్రి నిర్మాణం కోసం నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఇవేకాక సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. అకాల వర్షానికి నష్టపోయిన రైతులను ఆదుకోవడం నిరుపేదలకు విద్యాభ్యాసం వైద్య సేవలందించుకుంటూ నియోజకవర్గాన్ని ప్రగతి పథంలో నడిపిస్తున్నట్లు ప్రజలు అభినందనలు వ్యక్తం చేస్తున్నారు.

నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-యాదగిరిగుట్ట రూరల్

యాదగిరిగుట్ట మండలం చోల్లేరు ఆదివారం, చోల్లేరు గ్రామ శాఖ అధ్యక్షులు చిన్నం శ్రీనివాస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం చిన్నం శ్రీనివాస్ అయ్యప్ప స్వామి ప్రసాదం బీర్ల ఐలయ్యకు అందజేశారు. ఈ కార్యక్రమంలో దొంతిసారం నవీన్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



గుంతను పూడ్చిన అధికారులు

- 'నవతెలంగాణ'కు స్పందించిన ఆర్అండ్‌బీ అధికారులు

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలకేంద్రంలోని భువనగిరి చిట్యాల రోడ్డులోని రైల్వేస్టేషన్ దారి వద్ద నూతనంగా నిర్మించిన రోడ్డులో కల్వర్టు కృంగిపోయి ప్రమాదకరంగా కొంత ఏర్ప డడంతో నవతెలంగాణ దినపత్రికలో 'రోడ్డు నాణ్యత నవ్వుల పాలు.. ప్రమాద కరంగా గుంత' అనే శీర్షికతో ఈనెల 27న ప్రచురించడంతో ఆర్అండ్‌బీ అధికారులు స్పందించారు.ఆదివారం గుంతను పూడ్చి మరమ్మతులు నిర్వహించారు.



పూస సుభాషిని పరామర్శించిన ఎమ్మెల్యే వేముల వీరేశం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని తుమ్మలగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకిషన్ సతీమణి పూస సుభాషిణీ ప్రమాదవశాత్తు కిందపడి గాయాలవ్వడంతో ఆస్పత్రిలో చికిత్స తీసుకొని అనంతరం ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్న ఆమెను ఎమ్మెల్యే వేముల వీరేశం ఆదివారం ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో పార్టీ నాయకులు గంగుల వెంకట రాజారెడ్డి, కునూరు సాయికుమార్‌గౌడ్, గుత్తానరసింహారెడ్డి, పిట్టా వెంకట్‌రెడ్డి, బంధారపు వెంకటేష్, పబ్బు మచ్చేందర్ తదితరులు ఉన్నారు.





మాజీ ఎంపీటీసీ భద్రమ్మ మృతి

- నివాళులర్పించిన ఎమ్మెల్యే వేములవీరేశం

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని దుబ్బాక గ్రామ మాజీ ఎంపీటీసీ మేకలభద్రమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వేముల వీరేశం మృతురాలి మృతదేహాన్ని సందర్శించి, పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను ప్రామర్శించి, మనోధైర్యం కల్పించారు. తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. నివాళులర్పించిన వారిలో గ్రామ మాజీ ఎంపీటీసీ మాదూరి జ్యోతి రామచంద్రరావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి, నాయకులు గంగుల వెంకట రాజా రెడ్డి, జినుకల ప్రభాకర్, కూనూరు సాయికుమార్‌గౌడ్, గుత్తా నర్సింహారెడ్డి, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు గాదె శోభారాణి గోదాసు పృథ్వీరాజ్, ఎండి రెహాన్, ఎండి అక్రమ్, ఎండి జమీరుద్దీన్, గుండాలనర్సింహ, గ్యార కిష్టయ్య, ధనంజయ, కొండఅశోక్, ఇట్టే రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

నిరుపేద కుటుంబాలకు అండగా నిలిచిన జాంబవ మహాసేన

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండల కేంద్రంలోని నీర్నె ముల గ్రామంలో ఇటీవల మృతి చెందిన నోముల లింగయ్య, నోముల స్వామి కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.13,900 చొప్పున జాంబవ మహాసేన ఆధ్వర్యంలో ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నోముల యాదగిరి, తిప్పలపల్లి రవీందర్, నోముల సుదర్శన్, ముత్యాల శివ, వంశీ, కృష్ణ, పర్వతాలు, విష్ణు, నరసింహ, బీమ లింగయ్య, మల్లేష్, చిరంజీవి, చింటూ తదితరులు పాల్గొన్నారు.





నిరసన దీక్షలను జయప్రదం చేయండి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి ప్రభుత్వ ఐటిఐ దగ్గర రామకృష్ణాపురం, పెంచికల్‌పహాడ్‌తో పాటు వివిధ గ్రామాలకు నేషనల్ హైవే దాటి వెళ్లడానికి ప్రభుత్వం వెంటనే అండర్ పాస్ నిర్మాణం చేపట్టాలని రేపు ఎల్లుండి 30,31వ తేదీలలో ప్రభుత్వ ఐటీఐ దగ్గర సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిరసన దీక్షలో ఆయా గ్రామాలకు సంబంధించిన ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల కార్యదర్శి పల్లెర్ల అంజయ్య, మండల కమిటీ సభ్యులు సిలువేరి ఎల్లయ్య కోరారు. ఆదివారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో రేపు ఎల్లుండి జరిగే నిరసన దీక్షలను జయప్రదం చేయాలని రామకృష్ణాపురంలో కరపత్రాన్ని ప్రజలతో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2010 నుండి ఎప్పటి వరకు రోడ్డు దాటడానికి అండర్ పాస్ నిర్మాణం చేయకపోవడంతో పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోయి వందలాది మంది వికలాంగులుగా మారారని ఆవేదన వ్యక్తం చేశారు.మూడు మండలాలు 50 గ్రామాలకు పైగా వేలాదిమంది రోజు వివిధ పనుల రీత్యా విద్య వైద్యం ఉపాధి కోసం రోజు భువనగిరి, ఇతర ప్రాంతాలకు వచ్చిపోతున్న పరిస్థితులలో రోడ్డు దాటుతుంటే ప్రమాదాల గురై ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ప్రజల ప్రాణాలు కాపాడడానికి అండర్‌పాస్ నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ ప్రాంతం నుండి ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు దీనికి పూర్తి బాధ్యత తీసుకోవాలని రేపు ఎల్లుండి జరిగే నిరసన దీక్షలో రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు బండ వెంకటేష్, వారాల సంతోష్ రెడ్డి, సుబ్బురు రవి, సుబ్బురు బీరప్ప, కొంతంబాలకృష్ణారెడ్డి, సిలువేరు భిక్షపతి, గోనె నర్సింహ, భువనగిరి ఆంజనేయులు, చింతల శ్రీను, చింతల వెంకటేష్ పాల్గొన్నారు.

కారోబార్ల సమస్యలు అసెంబ్లీలో ప్రస్తావించాలని వినతి

నవతెలంగాణ-మోటకొండూరు

గ్రామపంచాయతీలో పని చేస్తున్న బిల్ కలెక్టర్ల సమస్యలు పరిష్కరించాలని మోటకొండూర్ మండల కారోబార్లు వినతి పత్రాన్ని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు ఆదివారం అందజేశారు.ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ జీఓ 51న రద్దు చేయాలని, సహాయకార్యదర్శిగా నియమించాలని, ఉద్యోగభద్రత కల్పించాలని పలు సమస్యలు వినతిలో పేర్కొనగా ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారన్నారు.తప్పకుండా వారి సమస్యల్ని అసెంబ్లీలో లేవనెత్తి అందరికీ న్యాయం జరిగేలా చూస్తానని స్పష్టమైన హామీ ఇచ్చారని పేర్కొన్నారు ఈ కార్యక్ర మంలో గందమల్ల భిక్షపతి, గువ్వ రోశయ్య కందుల భిక్షపతి, శాతం పాండు, మామిడి కవిత, పంగ రాములు, శ్రీ మంతుల వెంకటేశ్వర్లు, సిరిపంగ భాషతదితరులు పాల్గొన్నారు.



ఆశాలకు ఫిక్స్ వేతనం విషయంలో రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలి

- ఆశాల బస్సుజాతాబహిరంగ సభలో ఆశా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మీ

నవతెలంగాణ-భువనగిరి

ఆశాలకు ఫిక్స్ వేతనం ఇవ్వాలని గతంలో ఆశా ల పోరాటం సందర్భంగా నేటి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీని నెరవేర్చాలని తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి డిమాండ్ చేశారు. ఆశాల రాష్ట్ర వ్యాపిత బస్సుజాతా ఆదివారం భువనగిరి జిల్లా కేంద్రానికి చేరుకున్న సందర్భంగా రైల్వే స్టేషన్ నుండి ప్రిన్స్ చౌరస్తా మీదుగా సీఐటీయూ జిల్లా కార్యాలయం చేరుకున్నది. ఆశాలు సీఐటీయూ జెండాలను చేతబట్టి నినాదాలతో పాదయాత్రగా సభ ప్రాంగణం చేరుకున్నది.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యాలయంలో బహిరంగ సభ నిర్వహించారు.ఈ సందర్భంగా జయలక్ష్మి మాట్లాడుతూ గత బీఆర్ఎస్ ప్రభుత్వహయాంలో 10 సంవత్సరాలు మోసపోయారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీని నెరవేర్చాలని డిమాండ్ చేశారు. నేటికీ ఆశలకు ఫిక్స్ వేతనం నిర్ణయించలేదని పని భారంతో ఇబ్బందులకు గురవుతున్నారని కనీస వేతనం రూ.18,000 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో టీబీ, పోలియోల సందర్భంగా సర్వేలు చేసిన నేటికీ పారితోషకాలు ఇవ్వలేదని, వెంటనే పెండింగ్ బిల్లులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 106 రోజులు సమ్మె చేసి నిరంకుశ కేసీఆర్‌కే పాడేకట్టిన చరిత్ర ఆశాల పోరాటాదేనన్నారు.రేవంత్ రెడ్డి ఆశాల పోరాటం పునరావృతం కాకుండా సమస్యలు పరిష్కరించాలని, లేని ఎడల మరో పోరాటానికి సిద్ధమవుతామన్నారు. డిసెంబర్ 15న నిర్మల్ జిల్లాలో ప్రారంభమైన ఆశాల బస్సుజాతా డిసెంబర్ 31న హైదరాబాద్ ఇందిరా పార్క్ లో ముగుస్తున్నదని ఈ సభలో వేలాదిగా ఆశా వర్కర్స్ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఆర్.సాధన, రాష్ట్ర సహాయ కార్యదర్శి సునీత, సీఐటీయూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు,కల్లూరి మల్లేశం, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముక్కర్ల వెంకటమ్మ , కాసగొని లలిత, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు యండి పాషా, గొరిగే సోములు, జిల్లా సహాయకార్యదర్శులు మాయ కృష్ణ, బోడ భాగ్య, సీఐటీయూ జిల్లా నాయకులు మాతయ్య,బత్తుల దాసు, ఆశా యూనియన్ నాయకులు పుష్ప, సంతోష , జ్యోతి, హేమలత తదితరులు పాల్గొన్నారు. ప్రజాసంఘాల నాయకులు రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజ్‌గౌడ్, అంగన్‌వాడీ యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బూరుగు స్వప్న , సిలివేరు రమాకుమారి సంఘీభావం తెలియజేసి మాట్లాడారు.



ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను గ్రామసభల ద్వారా ఎంపిక చేయాలి



- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ

నవతెలంగాణ-బీబీనగర్

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వే చేసిన అనంతరం గ్రామసభల ద్వారానే లబ్దిదారులను ఎంపిక చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సయ్యద్ ఉమర్ అధ్యక్షతన నిర్వహించిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు.ఇందిరమ్మ కమిటీల ద్వారానే లబ్దిదారులను ఎంపిక చేయడం వల్ల నిజమైన పేదలకు న్యాయం జరగదన్న అనుమానం ప్రజల్లో ఉందన్నారు. దాన్ని నివృత్తి చేయడం కోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించాలని కోరారు. షరతులు లేకుండా పెండింగ్‌లో ఉన్న రూ.2 లక్షల రైతు రుణమాఫీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నిర్మాణం చేసిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను వెంటనే లబ్దిదారులకు అందజేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసా కింద ప్రభుత్వం చెప్పిన విధంగా రైతులకు కాలు రైతులకు వ్యవసాయ కార్మికులకు డబ్బులు వారి వారి ఖాతాలో జమ చేయాలని కోరారు. అలాగే బీబీనగర్ గ్రామపంచాయతీ పరిధిలో సొంత ఇల్లు నిర్మాణం చేసుకొని అట్టి ఆస్తిపన్ను చెల్లించినప్పటికీ పన్ను వివరాలను ఏండ్ల తరబడిగా ఆన్‌లైన్‌లో నమోదు చేయకుండా ఇప్పటికీ ఆఫ్‌లైన్‌లోనే కొనసాగించడం చూస్తుంటే అనేక అనుమానాలకు తావిచ్చే విధంగా పంచాయతీరాజ్ అధికారులు వ్యవహరిస్తున్నారని విమర్శించారు. వెంటనే వాటి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని, లేనిచో ఇందిరమ్మ కాలనీ, లెప్రసీకాలనీవాసులతో పాటు పట్టణానికి చెందిన వారితో కలిసి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమం చేయాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్, నాయకులు ఓవల్ దాస్ సతీష్, బాలబోయిన జంగయ్య ,బండారు శ్రావణ్, మంద కిరణ్, మేకలబాబు, మాదారం శివకుమార్, తదితరులు పాల్గొన్నారు.

చేనేత సమస్యలపై 30న హైదరాబాద్‌లో రౌండ్ టేబుల్ సమావేశం

చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతికుమార్

నవతెలంగాణ-మోత్కూర్

ఈ నెల 30న, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై, హైదరాబాద్ సుందరయ్య విజ్ఞానకేంద్రంలో జరిగే రౌండ్ టేబుల్ సమావేశంలో చేనేత నాయకులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు వనం శాంతి కుమార్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మోత్కూర్ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పదిహేను రోజుల పాటు రాష్ట్రంలోని వరంగల్, కరీంనగర్, గద్వాల, వనపర్తి, నారాయణ పేట నల్లగొండ, యాదాద్రి భువనగిరి జిల్లాలలోని చేనేత కేంద్రాలలో చేనేత కార్మికుల సమస్యలపై అధ్యయన యాత్ర నిర్వహించి సమస్యలు తెలుకోవడతో పాటు, ముఖ్యమంత్రి, చేనేత మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావును కలిసి సమస్యలు విన్నవించామని తెలిపారు. ఉపాధి కోల్పోతున్న చేనేత కార్మికుల ఆదుకోవాలని, పరిశ్రమ పరిరక్షణ కోసం జనవరిలో స్థానిక శాసనసభ, శాసన మండలిసభ్యులకు, అధికారులకు వినతిపత్రాలు అందించడం చేనేత కేంద్రాలలో ఒక్కరోజు దీక్షలు, శాసన సభ బడ్జెట్ సమావేశం జరుగుతున్న సమయంలో వేలాది మందితో చేనేత గర్జన నిర్వహించేందుకు ఉద్యమ కార్యాచరణ రూపొందించేందుకు జరిగే రౌండ్ టేబుల్ సమావేశానికి బీఆర్ఎస్, సీపీఐ(ఎం), సీపీఐ, టీడీపీ ముఖ్య నాయకులు హాజరవుతున్నందున, చేనేత కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయంవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, రాష్ట్ర ఉపాధ్యక్షులు కూరపాటి రాములు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలు పరిష్కరించాలని రిలే నిరాహార దీక్ష



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ రెండు రోజుల నిరాహార దీక్షలు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రారంభ మయ్యాయి.ఆదివారం సీపీఐ(ఎం) పంతంగి గ్రామ శాఖ ఆధ్వర్యంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడారు. గ్రామపంచాయతీలో నిధులు లేక గ్రామాలు విలవిలబోతున్నాయని అన్నారు.దేశాన్ని పట్టుకొమ్మలుగా ఉన్న గ్రామాలు నేడు అంధకారంగా మారాయని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం పెండింగ్ బిల్లులను విడుదల చేసి గ్రామ పంచాయతీలకు నిధులు కేటాయించాలని కోరారు.గ్రామంలో పెండింగ్‌లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రయినేజీ, సీసీరోడ్లు, ఎస్సీ కమ్యూనిటీ హాల్,కూరగాయల మార్కెట్ అసంపూర్తిగా మిగిలి ఉన్నాయని తెలిపారు.అసంపూర్తిగా మిగిలి ఉన్న భవనాలను తక్షణమే పూర్తి చేయాలని దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడారు.కాంగ్రెటస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారెంటీలను తక్షణమే అమలు చేయాలని కోరారు.గ్రామంలో నెలకొన్న సమస్యలు పరిష్కారం కాకపోతే రాబోయే స్థానికసంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.స్థానిక యువతకు స్థానిక పరిశ్రమలలో ఉద్యోగాఅవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు.దీక్షా శిబిరానికి సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రాగిరు కిష్టయ్య, డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు పల్లె మధుకృష్ణ మద్దతు తెలియజేసి సంఘీభావం ప్రకటించారు.దీక్షా శిబిరం పాల్గొన్న వారిలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు చిరిక సంజీవరెడ్డి మండల కమిటీ సభ్యులు బోయయాదయ్య, గ్రామ శాఖ కార్యదర్శి రత్నం శ్రీకాంత్, సహాయ కార్యదర్శులు నేరేడు మహేష్,నందగిరి వెంకటేష్,మహిళా శాఖ కార్యదర్శి రోడ్డ సోని, సీనియర్ నాయకులు చిట్యాల బుచ్చిరెడ్డి, కడగంచి మల్లయ్య,కడగంచి రాములు, గుండెపురం మల్లయ్య, గ్రామ కమిటీ సభ్యులు చిరిక అలివేలు,బోయ బాలనర్సింహ, మీసాల లింగయ్య,బోయ మధు, నక్క లింగస్వామి, రోడ్డశివకుమార్, సిద్దగోని శ్రీకాంత్,కడగంచిరాజేష్,సభ్యులు రోడ్డ భగత్‌సింగ్, సుక్కశ్రీకాంత్,బర్రె రాజు పెరియర్,గుడ్డేటి సుర్జిత్,బోయ సాయికిరణ్, చేకూరిరమేష్,సప్పిడి కౌసల్య,బర్రె శశిధర్, నక్కనాగరాజు, బోయ పృథ్వీరాజ్ పాల్గొన్నారు.

శ్రీ మల్లికార్జున స్వామి కల్యాణమహోత్సవంలో పాల్గొన్న ఎంపీ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సిద్దిపేట జిల్లాలోని (భువనగిరి పార్లమెంట్ పరిధిలో) కొమురవెల్లి పట్టణంలో కొలువై ఉన్న కోరమీసాల కొమురవెల్లి మల్లన్న (మల్లిఖార్జున స్వామి) వారి కల్యాణ మహోత్సవం ఆదివారం అంగరంగ వైభవంగా జరగగా, భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఆలయ ప్రాంగణంలోని తోటబావి ప్రదేశంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కల్యాణ మండపంలో మల్లికార్జునస్వామి కేతలమ్మ, మేడలాదేవీని వివాహం అంగరంగ వైభవంగా సాగింది. మార్గశిర మాసం చివరి ఆదివారాన్ని పురస్కరించుకుని వీరశైవా గమశాస్త్రం ప్రకారం నిర్వహించే కల్యాణంతో స్వామివారి బ్రహ్మో త్సవాలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో ఎంపీ చామల కిరణ్ కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యేలు పల్లా రాజేశ్వర్‌రెడ్డి,మల్లారెడ్డి, మాజీ ఎమ్మెల్యే డీసీసీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి,మహిళా సహకార అభివృద్ధి కార్పొరేషన్ చైర్‌పర్సన్ బండ్రు శోభారాణి, బీసీ కమిషన్ సభ్యులు బాలలక్ష్మీ పాల్గొన్నారు.



దొడ్డి కొమరయ్య విగ్రహావిష్కరణ

నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని మల్లారెడ్డిగూడెం గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి తతమరవీరుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని మాజీ ఎంపీ బూర నర్సయ్యగౌడ్,మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి,భువనగిరి బీఆర్ఎస్ ఇన్‌చార్జి క్యామ మల్లేష్,బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఆదివారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాసం వెంకటేశ్వర్లు, కనకల శ్యామ్, చలమల్ల నర్సింహారెడ్డి, నరిస్వామి, దోనూర్ వీరారెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు నరి నర్సింహ, గొరిగే రాజు,నరి రామలింగం, నర్రి ఎట్టయ్య,నరి నారాయణ, లింగస్వామి, నరి ఐలయ్య, నరి వెంకన్న, మల్లయ్య, వెంకటయ్య, ఆంజనేయులు, మల్లేష్, లింగస్వామి, జంగయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



యాదాద్రి కబడ్డీ బాలుర జట్టు విజయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

జనగామ జిల్లాలో ప్రెస్టెన్ హైస్కూల్లో జరుగుతున్న 50వ జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ బాలుర మూడవ రోజు ఆదివారం జరిగిన పోటీలలో యాదాద్రి భువనగిరి జట్టు జగిత్యాలపై (44/23) రంగారెడ్డి జిల్లా పై (34/26) పాయింట్ల తేడాతో గెలిసి ప్రీ కోటర్ ఫైనల్‌లో విజయం సాధించింది. క్రీడాకారులను జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు గొంగిడి మహేందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పూల నాగయ్య అభినందించారు. జట్టుకు కోచ్ పూల చంద్రకుమార్, మేనేజర్ యాట సందీప్ వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు బుర్ర మహేందర్, కోశాధికారి గంధమాలకుమార్, సహాయ కార్యదర్శులు సిద్ధం విజయ్ కుమార్,జిత్తు నరేష్ , అర్చన, సురేందర్, ప్రతాప్, కబడ్డీ క్రీడాకారులు పాల్గొన్నారు.



సీఎం కప్ జిల్లా స్థాయి చెస్‌పోటీలో..

ప్రథమ బహుమతి గెలుచుకున్న ప్రశాంత్ స్కూల్ విద్యార్థి వైష్ణవి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

సీఎం కప్ జిల్లాస్థాయి చెస్ పోటీలు గురుకుల పాఠశాలలో నిర్వహించగా, చెస్ పోటీలలో శ్రీ సాయి ప్రశాంతి విద్యానికేతన్ లో పదవ తరగతి చదువుతున్న తోటకూర వైష్ణవి మొదటి బహుమతి గెల్చుకుంది. కాగా సీఎం కప్ జిల్లా స్థాయి పోటీలో ప్రథమ బహుమతి సాధించడంతో రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైంది.ఈనెల 31న హైదరాబాద్లో ఎల్బీనగర్ స్టేడియంలో జరగనున్న పోటీలలో పాల్గొననుంది. జిల్లా స్థాయిలో ప్రథమస్థానం సాధించడం పట్ల విద్యార్థి తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందనలు తెలిపారు.



భవన నిర్మాణ కార్మికసంఘం వార్షికోత్సవ వేడుకలు

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో ఆదివారం భవన నిర్మాణకార్మికసంఘం ఆధ్వర్యంలో కార్మిక సంఘం ఏర్పడి 30 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా వార్షికోత్సవ వేడుకలను కార్మికులు ఘనంగా నిర్వహించారు. మున్సిపాలిటీ పరిధిలోని చౌటుప్పల్, తంగడపల్లి, లక్కారం గ్రామాల పరిధిలోని వందలాది మంది కార్మికులు పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని పండుగ వాతావరణంలో జరుపు కున్నారు.గతంలో సంఘం బాధ్యతలు నిర్వహించి మృతిచెందిన కార్మికులను స్మరించుకున్నారు. అనంతరం ఆ సంఘం మున్సిపల్ అధ్యక్షులు గుణమోని రాములు మాట్లాడారు.రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం చౌటుప్పల్ ప్రధానకార్యదర్శి కలకుంట్ల శివకుమార్, లక్కారం కమిటీ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు లందగిరి వెంకటయ్య, లందగిరి యాదయ్య తంగడపల్లి గ్రామ అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు ఎర్నం శ్రీనివాస్, జువ్వి యాదయ్య, కార్మికులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.





ఐఎన్‌టీయుసీ మున్సిపల్ కమిటీ అధ్యక్షునిగా గణేశ్‌కుమార్

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని హనుమాన్ నగర్ కాలనీకి చెందిన ముత్యాల గణేశ్‌కుమార్‌ను ఐఎన్‌టీయుసీని మున్సిపల్ అధ్యక్షునిగా ఆదివారం పట్టణకేంద్రంలోని రాజీవ్ స్మారక భవనంలో ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.సంజీవరెడ్డి, ప్రధానకార్యదర్శి ఎర్రగాని నాగన్నగౌడ్ ఆదేశాల మేరకు రాష్ట్ర జనరల్ సెక్రెటరీ బోయ రామచందర్ గణేశ్‌కుమార్‌కు నియామకపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గణేశ్‌కుమార్ మాట్లాడుతూ మున్సిపల్‌లో ఐఎన్‌టీయుసీని బలోపేతం చేసేందుకు తన వంతు కృషిచేస్తానని తెలిపారు.తన నియమకానికి సహకరించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి,బ్లాక్ అధ్యక్షులు చామకూర రాజయ్య, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షులు ఎస్.నర్సింహాగౌడ్, పెద్దగోని రమేశ్‌గౌడ్, చింతల సాయిలుకు కృతజ్ఞతలు తెలిపారు.

నల్లగొండలో జరుగు సీపీఐ బహిరంగ సభ విజయవంతం చేయండి

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఈనెల 30న నల్లగొండ జిల్లా కేంద్రంలో జరుగు సీపీఐ 100 సంవత్సరాల నిండిన సందర్భంగా జరుగు బహిరంగ సభ విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ తెలిపారు. ఆలేరు మండలకేంద్రంలో ఆదివారం ఆ పార్టీ సమావేశం మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, శ్రీనివాసరాజు, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

4

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

సోమవారం | డిసెంబర్ 30, 2024 | www.navatelangana.com

గంజాయి చాక్లెట్ల కేసులో ఆరుగురిపై కేసు నమోదు

నవతెలంగాణ-కోదాడరూరల్

మండల పరిధిలోని రామాపురం క్రాస్ రోడ్డు వద్ద అంతర్రాష్ట్ర చెక్‌పోస్టులో ఆదివారం నిర్వహించిన తనిఖీల్లో ప్రయివేటు బస్సులో గంజాయి చాక్లెట్లు పట్టుబడిన ఘటనలో ఆరుగురిపై కేసు నమోదయింది. ఆప్కారి సీఐ శంకర్ తెలిపిన వివరాల ప్రకారం.. భువనేశ్వర్ నుండి హైదరాబాదుకు ప్రయివేటు బస్సు తెలంగాణ ఆంధ్ర సరిహద్దు చెక్పోస్ట్ వద్దకు రాగానే తనిఖీ చేయగా గంజాయికి సంబంధించిన 25 చాక్లెట్ ప్యాకెట్లలో వెయ్యి చాక్లెట్ ఉన్నట్లు గుర్తించి ఆరుగురుపై కేస్ నమోదు చేశారు. ఒరిస్సా రాష్ట్రానికి చెందిన ఆరుగురు వ్యక్తులు (ఇద్దరు పురుషులు, నలుగురు మహిళలు) అనిల్ కుమార్, రాజనీషి, బాంకింగ్ చంద్రషి, మామిత నాయక్, సంజీ భాని డిప్వూరి, జాన్ నాయక్‌లు ఉన్నారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-పాలకీడు

మండలంలోని బొత్తలపాలెం గ్రామంలో ఎస్‌కె నాగుల మీరా(డ్రైవర్) పది రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురైనాడు. హైదరాబాద్‌లోని ఓ ఆస్పత్రి హాస్పిటల్లో చికిత్స పొందుతూ.. శనివారం మరణించాడు. ఆదివారం అంత్యక్రియలు నిర్వహించగా.. మృతుని సహచర డ్రైవర్‌లు, కేవలం ఐదు గంటల సమయంలోనే తమతోపాటు గ్రామస్తుల సహకారంతో రూ.67,500లను సేకరించి బాధిత కుటుంబానికి అందజేసారు. తమతో పాటు కలిసి తిరిగిన స్నేహితుడు చనిపోవడం బాధాకరమని, మితిమీరిన వేగం, మద్యం సేవించడం ప్రాణాల మీదకు తీసుకొచ్చిందని వాపోయారు. ఆర్థిక సహాయం అందజేసిన డ్రైవర్లను,స్నేహితులను గ్రామస్తులు అభినందించారు.



ఉద్యమాల పురిటిగడ్డ నల్లగొండలో సీపీఐ శతాబ్ది ఉత్సవం

- ప్రజల కోసం పోరాడేది ఎర్రజెండా
- 30 జరిగే బహిరంగ సభకు తరలిరావాలి
- రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పిలుపు

నవతెలంగాణ-క్లాక్‌టవర్

ఉద్యమాలకు పురుడు పోసిన నల్లగొండగడ్డపై ఎంతోమంది కమ్యునిస్టు లీడర్లు ప్రాతినిధ్యం వహించిన ప్రాంతమని, ఎంతో మంది శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఈ నల్లగొండ జిల్లా గడ్డపై గెలిచి ప్రజాగొంతుకను అసెంబ్లీలో వినిపించారని, అంతటి మహోన్నతమైన విప్లవ పోరాటం చరిత్రలో నల్లగొండ జిల్లా కేంద్రంలో సిపిఐ శతాబ్ది ఉత్సవా బహిరంగ సభ ఈనెల 30న అత్యంత వైభవంగా జరుగుతుందని ఈసభకు రాష్ట్ర నలుమూలల నుండి భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు మేధావులు పార్టీ సానుభూతిపరులు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని వియవంతం చేయాలని లిసిపిఐ రాష్ట్ర కార్యదర్శి,కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావులి పిలుపునిచ్చారు. లిఆదివారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని



మగ్దూమ్‌భవనంలో సీపీఐ జాతీయ సమితి సభ్యులు,మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్‌రెడ్డి,జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డిలతో కలిసి ఆయన విలేకర్లతో మాట్లాడారు.సీపీఐ శతాబ్ది ఉత్సవాలు సంవత్సరకాలం పాటు జరుగు కార్యక్రమాలకు నాంది పలుకుతుందన్నారు. అంతిమంగా కమ్యునిజానికి అంతం లేదని పుట్టగొడుగుల్లా పుట్టుకొచ్చే పార్టీలు అధికారం లేకపోతే కనుమరుగయ్యే పార్టీలు, రోజుకో జెండా మార్చే నాయకులు ఉన్న రోజుల్లో వందేండ్ల చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ ప్రతి ఒక్కరికీ ఓ దిక్సూచి అన్నారు, అధికారం ఉన్నా..లేకపోయినా సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో పోరాటాలు ఒడిదుడుకులను ఎదుర్కొని కార్మికులకు ఎనిమిది గంటల పనిదినాలు,ఉపాధి హామీ చట్టం,దున్నే వాడిదే భూమి అంటూ ఎన్నో చట్టాల అమలులో కమ్యూనిస్టుల పాత్ర కీలకం అన్నారు.ఈ సమావేశంలో సీపీఐ సినియర్ నాయకులు మల్లేపల్లి ఆదిరెడ్డి, ఉజ్జిని రత్నాకర్‌రావు,ఉజ్జిని యాదగిరిరావు,జిల్లా సహాయ కార్యదర్శి లొడంగి శ్రవణ్‌కుమార్, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు కే.శ్రీనివాస్,కార్యదర్శి పల్లె నరసింహ, జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, ఆర్.అంజాచారి, బంటు వెంకటేశ్వర్లు, బల్గూరి నరసింహ, గురుజరామచంద్రం,టి వెంకటేశ్వర్లు, నలపరాజు రామలింగం,పట్టణ కార్యదర్శి గాదెపాక రమేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు అంజి, మురళి, తదితరులు పాల్గొన్నారు.

డిటెన్షన్ విధానాన్ని రద్దు చేయాలి

- ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

5,8 తరగతులలో డిటెన్షన్ విధానాలు అమలు చేయాలని, కేంద్ర ప్రభుత్వం నిర్ణయం వల్ల డ్రాపౌట్స్ పెరుగుతుందని ,పేదపిల్లలు ప్రభుత్వ పాఠశాలకు నష్టపోతారని, ప్రభుత్వం వెంటనే నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి దామెర కిరణ్ డిమాండ్ చేశారు.ఆదివారం చౌటుప్పల్ మండలం చిన్న కొండూరు గ్రామంలో ఎస్ఎఫ్ఐ చిన్న కొండూరు గ్రామ కార్యదర్శి చింతల మణికంఠ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమం ప్రారంభ సూచికంగా స్వాతంత్రం,ప్రజాస్వామ్యం, సోషలిజం లక్ష్యాలు కలిగిన జెండాను గ్రామ శాఖ అధ్యక్షులు చీమకండ్ల కిషోర్ ఆవిష్కరించారు.అనంతరం మహనీయులకు నివాళులర్పించి, సమావేశానికి ఉద్దేశించి కిరణ్ మాట్లాడారు.దేశంలో 2009 విద్యాహక్కు చట్టాన్ని తెచ్చారని,ఎనిమిదో తరగతి వరకు ఫెయిల్ చేయరాదని నిబంధన సెక్షన్ 16లో ఉండి, డిటెన్షన్ కోసం విద్యాహక్కు చట్టాన్ని మార్చి, ప్రైవేటు కార్పొరేట్‌కు చదువును అమ్మివేసి, పేదలకు అందుబాటులో ఉండే ప్రభుత్వ విద్యను అందకుండా దూరం చేయాలని ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు.ఇప్పటికీ దేశంలో ఉన్నత చదువులు చదివేవారు 23శాతంలో 11శాతం ఎస్సీలు, ఏడు శాతం ఎస్టీలు ఉన్నారన్నారు.దేశ అక్షరాస్యత 74 శాతం ఉందని తెలిపారు. ఈ నిర్ణయం వల్ల డ్రాపౌట్స్ పెరుగుతుందని, బాలికల విద్య మరింత దిగజారుతుందని చెప్పారు.బాల్య వివాహాలు పెరుగుతాయని ,5,8 తరగతుల్లో ఫెయిల్ అయిన విద్యార్థులు డ్రాఫ్ అవుట్ అయ్యి, బాలకార్మికులుగా మారడం జరుగుతుందన్నారు.విద్య అనేది విద్యార్థి యొక్క సంపూర్ణ హక్కుగా ఉండాలని చెప్పారు. విద్యతో అభివృద్ధి చేసేలా ఉండాలేతప్ప సంవత్సరం చివర్లో వచ్చే



పరీక్షలు గ్రేడ్ల వల్ల విద్యార్థులు మానసికంగా కొలవడం సరికాదన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు చింతల శివ లావుడియా రాజు రైతు సంఘం రాష్ట్ర నాయకులు బూరుగు కృష్ణారెడ్డి, మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు చింతల సుదర్శన్, మాజీ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె మధు, కృష్ణ, ఐద్వా మండల కమిటీ సభ్యులు చెరుకు లక్ష్మమ్మ, వ్యవసాయ కార్మిక సంఘం మండల కమిటీ సభ్యురాలు రాబోతు పద్మ, గ్రామ నాయకులు నందు మహేష్, జయంతు నరసింహ, సిద్దు, అభినవ్, భాను, రాజు, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనుల్లో అవినీతి

- కంపు గ్రామాల వారీగా రికవరీలు, పెనాల్టీలు
- అక్రమాలను అరికట్టాలని డిమాండ్

నవతెలంగాణ-మునగాల



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీన ఉపాధి హామీ పనుల్లో అవినీతి కంపు కొడుతుంది. గతంలో అత్యధికంగా ఫీల్డ్ అసిస్టెంట్లు మరికొంత మందిపై అవినీతి ఆరోపణలు వినపడేవి. రాను రాను ఈ చట్టంలో అవినీతి అనేది తారాస్థాయికి చేరుకుంది. కింది స్థాయి నుండి పైస్థాయి అధికారుల వరకు అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. మండలంలో 2023-24కు సంబందించి ఉపాధి పనుల ఓపెన్ ఫోరంను శనివారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. 22గ్రామ పంచాయతీ పరధిలో రూ.6కోట్ల 17లక్షల పనులకు ఆడిట్ నిర్వహించారు. ఈ పనుల్లో పలు అవకతవకలు జరిగినట్లు తనిఖీ అధికారులు నిర్ధారించారు. పక్కదారి పట్టిన రూ.1లక్ష 97వేల 131 రూపాయలను రికవరీ చేయగా మరో 52వేల రూపాయలను పెనాల్టిలు విధించారు. గ్రామాల వారీగా రికవరీలు పెనాల్టీలను పరిశీలిస్తే.. బరాఖత్ గూడెంలో రికవరీలు 1770కాగా, 2వేలు పెనాల్టీలు వేశారు. ఇంకా ముకుందాపురంలో రికవరీలు 13268. పెనాల్టీలు వెయ్యి, వెంకట్రాపురంలో రికవరీలు 4146. పెనాల్టీలు 3వేలు, కృష్ణ నగర్‌లో రికవరీలు 10564, పెనాల్టీలు వెయ్యి, తాడువాయిలో రకవ రీలు 3636, పెనాల్టీలు 3636. నర్సింహాపురంలో రికవరీలు 5664, పెనాల్టీలు 4వేలు, కొక్కిరేణిలో రికవరీలు 5082, పెనాల్టీలు 5వేలు, కలకోవలో రికవరీలు 8400, పెనాల్టీలు 3వేలు, కోదండరామాపురంలో రికవరీలు14415, పెనాల్టీలు 9వేలు, ఈదులవాగు తండలో రికవరీలు 11501 పెనాల్టీలు 4వేలు ఆకుపాముల లో రికవరీలు8488 పెనాల్టీలు వెయ్యి, సీతానగరంలో రికవరీలు6420,విజయరాఘవా పురంలో రికవరీలు4526.పెనాల్టీ లు వెయ్యి,తిమ్మారెడ్డి గూడెం లో రికవరీలు 28952.పెనాల్టీలు 2వేలు, జగన్నాథపురంలో రికవరీలు 1380, పెనాల్టీలు 5వేలు, నారాయణగూడెంలో రికవరీలు 13836. పెనాల్టీలు 2వేలు, మునగాలలో రికవరీలు 8494, పెనాల్టీలు వెయ్యి, మాధవరంలో రికవరీలు 5436, పెనాల్టీలు 2వేలు, గణపవరంలో రికవరీలు16228. పెనాల్టీలు వెయ్యి, నేలమర్రిలో రికవరీలు 2587, పెనాల్టీలు వెయ్యి, నర్సింహులగూడెంలో రికవరీలు 4522. పెనాల్టీలు 2వేలు, రేపాలలో రికవరీ 14176 వేలు, పెనాల్టీలు 2వేలు వేశారు. ఉపాధి పనుల్లో అవినీతి అక్రమాలు సర్వ సాదారణమయ్యాయి. అవకతవకలకు పాల్పడే వారిపై సరైన చర్యలు కరువయ్యాయి. దీంతో అక్రమాలుయ ధేచ్ఛగా కొనసాగుతున్నాయన్నాయని పలువురు బహటంగానే వివర్శిస్తున్నారు. పనుల్లో అవినీతి లేకుండా కూలీలకు న్యాయం జరిగే విధంగా చర్యలు చేపట్టాలని పేదలు కోరుతున్నారు.





నీటి ఎద్దడికి శాశ్వత పరిష్కారం చూపండి

- జాన్‌పహాడు రైతులు ఆవేదన

నవతెలంగాణ-పాలకీడు

కృష్ణానది ప్రవాహానికి కూతవేటు దూరంలో ఉన్నా తమ గ్రామానికి సాగు, తాగునీటి కష్టాలు తప్పట్లేదని మండలంలోని జానపాడు గ్రామ రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రాంతంలో కృష్ణా నదిపై నూతనంగా నిర్మిస్తున్న లిఫ్ట్ నుండి, తమ ఊరి చెరువుకు, చెక్‌డాంకు నీటిని సరఫరా చేయాలని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుబ్బారావు అధ్యక్షతన అధికారులకు విన్నవించారు. తమ గ్రామానికి వచ్చిన సంబంధిత అధికారి నవీన్ కాంత్ కి తమ ఇబ్బందులను వివరించారు. ఈ ప్రాంతంలో భూగర్భ జలాలు అడుగంటాయని వేసవిలో తాగునీటికి సైతం కటకటలాడాల్సి వస్తుందని సమస్యను విన్నవించారు. నూతనంగా నిర్మిస్తున్న లిఫ్ట్ నుండి, సువిశాలంగా ఉన్న తమ ఊరి చెరువుకు నీటిని తరలించి మినీ రిజర్వాయర్ గా చేయాలని కోరారు. తద్వారా తమతో పాటు కొత్త తండా, చెరువు తండా,కల్మెట్ తండ ,దర్గా పరిసర ప్రాంతాలకు సాగునీరే కాకుండా ప్రత్యేకంగా త్రాగునీరుకి కూడా శాశ్వత పరిష్కారం ఏర్పాటు చేసినట్లు అవుతుందని సుబ్బారావు అభ్యర్థించారు. అవసరమైతే ఈ విషయాన్ని గౌరవనీటిపారుల శాఖ మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి గారి దృష్టికి తీసుకెళ్తామని వారు చెప్పారు. ఈ విషయమై డిఈ సంబంధిత ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ వూట్ల వెంకటేశ్వర్లు, కూరపాటి కోటయ్య, కాటూరి పుల్లారావు, నాగెండ్ల ఆంజనేయులు, అవులమంద వెంకటేశ్వర్లు, షేక్ సైదా మస్తాన్, తదితర రైతులు పాల్గొన్నారు.

మహిళని చూడకుండా దూషించిన ఆర్డీఓ

నవతెలంగాణ-కోదాడరూరల్



మహిళ అని చూడకుండా ఆర్డీవో సూర్యనారాయణ దూషించాడని గ్రామస్తులు, బాధితురాలు ఆదివారం ఆరోపించారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామస్తులు, బాధిత మహిళ మాట్లాడారు. ఇటీవల కూచిపూడి గ్రామ రెవెన్యూ లిమిట్స్ సర్వేనెంబర్ 225లో 9 ఎకరాలు పట్టా భూమి వివాదంలో ఇబ్బందులు పెడుతున్నారని ఆర్డీవో ఎమ్మార్వోలపై జిల్లా కలెక్టర్కు గ్రామస్తులు ఫిర్యాదు చేశారు. దీంతో శనివారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వివాదంలో ఉన్న భూమిని పరిశీలించడానికి ఆర్డిఓ రెవెన్యూ అధికారులతో కలిసి వచ్చి పరిశీలించారని. ఆ సమయంలో మాజీ సర్పంచ్ సురేష్ నాయుడు గ్రామస్తులు అక్కడికి చేరుకున్నారు. దీంతో ఆర్డీవో ఆవేశంతో తనపైనే కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తావా, నీవు అంత మొగుడివా నిన్ను ఏం చేయాలో అది చూస్తానని దురుసుగా మాట్లాడారు అని సర్పంచ్‌పై ఆగ్రహం వ్యక్తం చేయడంతో సమీపంలో దుకాణం నడుపుతున్న మహిళ ఎందుకు సర్పంచ్‌ని అంటున్నావని అనడంతో నీకేం సంబంధమే అని నేను తలుచుకుంటే నీ దుకాణం ఉండదు అని దూషించినట్లు తెలిపారు. తక్షణమే ఆర్డిఓపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. ఈ కార్యక్రమంలో శెట్టి రమేష్, ముత్యం సతీష్, శెట్టి వెంకట నారాయణ, శెట్టి చంద్రయ్య, శెట్టి సత్యనారాయణ, శెట్టి గోపి, వట్టెం తిరుపతయ్య, పెరుమాళ్ళ మట్టయ్య, దేవయ్య, కొండల్ రావు, సురేష్, నరేష్, విజయ్ రావు, మోహన సాయి, శివ, వెంకటేశ్వర్లు, భాను తదితరులు పాల్గొన్నారు.

కావాలనే నాపై బురద చల్లుతున్నారు: ఆర్డీఓ

కావాలనే నా మీద బురద చల్లుతున్నారు. ఆ స్థలంలో కొంతమంది కబ్జాలో ఉన్నారు. నేను స్థలాన్ని పరిశీలించడానికి ఎమ్మార్వో, రెవెన్యూ అధికారులతో కలిసి వెళ్లాను. నేను ఎవరిని కావాలని దూషించలేదు.

వేడుకలపై తస్మాత్ జాగ్రత్త

నవతెలంగాణ-పాలకవీడు

నూతన సంవత్సర వేడుకల పేరుతో శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, పాలకీడు మండల ఎస్సై లక్ష్మీ నరసయ్య ముందుగానే హెచ్చరించారు. తోటి పౌరులకు అసౌకర్యం కలగకుండా, నిబంధనల మేరకు మండల పౌరులు నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని కోరారు. నూతన సంవత్సరం మొదటి రోజు ఏ కుటుంబం కూడా విషాదకర ఘటనతో ఆరంభం కాకూడదని ఆకాంక్షించారు. మండలంలో గత సంవత్సరం, న్యూ ఇయర్ సందర్భంగా జరిగిన చేదు అనుభవాలను దృష్టిలో పెట్టుకోవాలని విజ్ఞప్తి చేశారు. అతివేగంగా, మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని హెచ్చరించారు. మండల ప్రజానీకానికి అడ్వాన్సుగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



నల్లగొండ పట్టణంలో డిసెంబర్ 31 అర్ధరాత్రి వరకు ఆపరేషన్ చబుత్ర

- నల్గొండ డీఎస్పీ కే.శివరాంరెడ్డి
- అర్థరాత్రి ఆవారాగా తిరుగుతున్న 154 మందిని అదుపులోకి తీసుకొని కౌన్సెలింగ్
- 88 బైకులు,6 కార్లు, 15 ఆటోలు, 78 సెల్‌ఫోన్లు స్వాధీనం
- 54 డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నల్గొండ పట్టణంలో డిసెంబర్ 31 అర్థరాత్రి వరకు ఆపరేషన్ చబుత్ర నిర్వహించనున్నట్లు నల్లగొండ డీఎస్పీ కె. శివరాంరెడ్డి పేర్కొన్నారు.శనివారం అర్ధరాత్రి నల్గొండ పట్టణంలో ఎస్పీ శరత్ చంద్రపవార్ ఆదేశానుసారం నల్గొండ డీఎస్పీ కె.శివరాంరెడ్డి పర్యవేక్షణలో వన్ టౌన్, టూ టౌన్ , రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇద్దరు సీఐలు,15 మంది ఎస్సైలు, 98 మంది కానిస్టేబుల్ మొత్తం 13 చెకింగ్ బృందాలుగా 10 పెట్రోలింగ్ పార్టీలుగా నల్గొండ పట్టణాన్ని అష్టదిగ్బంధనం చేసి ఆపరేషన్ ఆపరేషన్ చబుత్ర నిర్వహించారు.ఈ సందర్భంగా రోడ్లపై అర్ధరాత్రి ఆవారాగా తిరుగుతూ అనుమానాస్పదంగా ఉన్న 154 మందిని అదుపులోకి తీసుకొని డీఎస్పీ కౌన్సెలింగ్ చేశారు.అలాగే వారి వద్ద నుండి 88 బైకులు, 6 కార్లు, 15 ఆటోలు, 78 సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు .అలాగే తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన 54 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ రాబోయే డిసెంబర్ 31 నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకుని, అర్ధరాత్రి అరుగుల (చబుత్ర) మీద బాతకానీలు కొడుతూ, రోడ్లమీద ఇష్టానుసారం బైకులపై తిరుగుతూ కాలనీ వాళ్లకు ఇబ్బందులకు గురిచేసిన, తాగి వాహనాలపై తిరుగుతూ రోడ్డు ప్రమాదాలకు గురి చేస్తున్న, గొడవలు సృష్టిస్తున్న, అనుమానాస్పదంగా రోడ్లపై తిరుగుతున్న వారిని ఉపేక్షించేది లేదన్నారు.డిసెంబర్ 31వ తారీఖు వరకు రెగ్యులర్‌గా ఈ డ్రైవ్ నిర్వహిస్తామని హెచ్చరించారు. . ఈ డిసెంబర్ 31 వ తారీకు యాక్సిడెంట్, ఇన్సిడెంట్ ఫ్రీగా నల్గొండ పట్టణాన్ని చేయాలని ఆకాంక్షించారు.అలాగే ఇప్పుడు జరుగుతున్న నేరాలకు ముఖ్యంగా మైనర్లు మరియు 30 ఏండ్లలోపు ఉన్నవాళ్లే అధికంగా ఉంటున్నారని, వీళ్లకు కౌన్సెలింగ్ చేసి మార్పు తీసుకొచ్చినట్లైతే చాలా నేరాలు తగ్గుముఖం పట్టే అవకాశం ఉందన్నారు.నల్లగొండ పట్టణాన్ని నేర రహిత పట్టణంగా తీర్చిదిద్దడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలన్నారు.దీనికి పట్టణవాసులు సహకరించాలని కోరారు. రాత్రి పట్టుబడిన వారందరినీ జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లోని టీటీఐ సెంటర్ నందు వారి తల్లిదండ్రుల సమక్షంలో, అర్ధరాత్రి సమయంలో కారణం లేకుండా ఆవారాగా తిరగడం, తాగి వాహనం నడపడం వల్ల జరిగే నష్టాల గురించి మరొకసారి కౌన్సెలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సీఐలు రాజశేఖర్ రెడ్డి, రాజు, ఎస్ఐ లు నాగరాజు, సైదులు, సురేష్, సందీప్, శంకర్, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జనవరి 5న కట్టా నర్సింహారెడ్డి వర్ధంతి సభ

నవతెలంగాణ-ఆలేరుటౌను



ఆలేరు మండలం టంగుటూరు గ్రామ మాజీ సర్పంచ్, సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు , కట్టా నర్సింహారెడ్డి 36వ వర్థంతి సందర్భంగా 2025 జనవరి 5 న టంగుటూరులో జరుగు బహిరంగసభ సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నిర్వహించనున్నారు. సభకు పీఓడబ్ల్యూ జాతీయ కన్వీనర్ వి.సంధ్య, సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు నాయకులు కె.గోవర్ధన్, జేవీ.చలపతిరావు హాజరుకానున్నారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు వివిధ సాంస్కృతిక కళారూపాలను ప్రదర్శిస్తారని సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి జనార్దన్, గ్రామ కమిటీ కార్యదర్శి మరుజోడు సిద్దేశ్వర తెలిపారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ఇక్కిరి సహదేవ్,గ్రామసర్పంచ్ కట్టా సమరసింహారెడ్డి,స్థానిక పార్టీ నాయకులు కొత్తపేట వీరమల్లు, మారుజోడుకుమార్, కల్లెపు సురేష్,తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద అర్కిటెక్ట్ విద్యార్థిని ప్రణవికి మంత్రి వెంకట్‌రెడ్డి ఆర్థికసాయం

నవతెలంగాణ-ఆలేరుటౌన్



సర్ నాకు ఇటలిలోని ప్రఖ్యాత విద్యాసంస్థ పొలిటెన్సికో డిటోరినో (పొలిటో)లో అర్కిటెక్చర్ కన్‌స్ట్రక్షన్‌లో మాస్టర్స్‌లో సీటొచ్చింది. కానీ ఆర్థికంగా మా కుటుంబం అంత భరించేస్థితిలో లేదు సర్ అంటూ రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి ప్రణవి చొల్లేటి అనే విద్యార్థిని విన్నవించింది.విషయం తెలుసుకున్న మంత్రి వెంకట్‌రెడ్డి హైదరాబాదులోని తన నివాసం వద్ద ఇంటికి పిలిపించుకొని ఆదివారం చెక్కు రూపంలో రూ.లక్ష ఆర్థికసాయం అందజేశారు.దీంతో పాటు నీ చదువుకు అండగా ఉంటన్నంటూ భరోసా ఇచ్చారు.ఎంతో భవిష్యత్తు ఉన్న విద్యార్థి చదువు ఆగిపోతే ,వారి జీవితం ఆగిపోతుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆవేదనవ్యక్తం చేశారు. ప్రతిభ కలిగిన ఏ విద్యార్థి చదువు ఆగిపోకూడదని తెలిపిన ఆయన జీవితాలను మార్చే ఆయుధం చదువు ఒక్కటేనన్నారు.ఆర్థికసాయం అందజేసిన మంత్రికి ప్రణవి కృతజ్ఞతలు తెలిపారు.

ఐఎన్‌టీయూసీ జిల్లా 2025 క్యాలెండర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఆలేరుటౌన్

రాష్ట్ర ప్రభుత్వ విప్ ,ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య ఆదివారం ఐఎన్‌టీయూసీ కార్మిక సంఘం యాదాద్రి భువనగిరి జిల్లా క్యాలెండర్ను వర్కింగ్ ప్రెసిడెంట్ ఆలేటి అనిల్ ఆధ్వర్యంలో ఆదివారం ఆవిష్కరించారు. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం పోరాడిన పార్టీ కాంగ్రెస్ అన్నారు.కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంలో కార్మిక సంఘం పాత్ర చాలా ముఖ్యమైనదన్నారు.కార్మికుల సమస్యల పరిష్కారంలో నేను ఎప్పుడూ ముందంజలో ఉంటానని, బలోపేతానికి నా సహకారం ఎల్లవేళలా అందిస్తానని తెలిపారు జాతీయ అధ్యక్షులు సంజీవరెడ్డిది ఆలేరు నియోజకవర్గం కావడం విశేషం అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ ప్రెసిడెంట్ సుడుగు జీవన్‌రెడ్డి, ఆలేరు మార్కెట్ డైరెక్టర్ ఎగ్గిడి యాదగిరి, ఎంఎ ఎజాజ్, ముదిగొండ శ్రీకాంత్, పోరళ్ల సతీష్ కుమార్,జక్కుల శ్రీనివాస్, ఇప్ప ప్రభాకర్, బి.చంద్రం, జి.లింగం, మాజీద్, నాగరాజు, సిద్ధులు, వెంకటేష్, సీహెచ్.యాదగిరి, కార్మిక సంఘ సభ్యులు పాల్గొన్నారు.





గంజాయి కేసుల్లో ఉన్నవారికి కౌన్సెలింగ్

నవతెలంగాణ-హుజూర్‌నగర్

గంజాయి కేసులతో సంబంధం ఉన్నవారికి మరియు వినియోగదారులకు సీఐ చరమందరజు ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చారు ఈ సందర్భంగా సిఐ చరమంద రాజు మాట్లాడుతూ నూతన సంవత్సర వేడుకల్లో గంజాయి వాడకం గాని అమ్మటం గాని కొనడం గాని చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు ప్రతి ఒక్కరు గంజాయి నివారణకు కృషి చేయాలి అన్నారు అదేవిధంగా డీజే లకుఎటువంటి అనుమతి లేదని నూతన సంవత్సరంలో డీజే లు వాడకం చేయరదని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఐ ముత్తయ్య మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలి

నవతెలంగాణ-సూర్యాపేట



పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలనీ గ్రీన్ క్లబ్ ప్రశ్న అధ్యక్షులు ముప్పారపు నరేందర్ పిలుపునిచ్చారు.ఆది వారం గ్రీన్ క్లబ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక నెహ్రూ నగర్ లో నిర్వహించిన గ్రీన్ వాక్ లో ఆయన మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ఇంటి నుండి బయలుదేరేటప్పుడు చేతి సంచితో బయలుదేరి సామాగ్రి కొనుగోలు చేయాలని కోరారు.పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్లు వాడొద్దని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తమ ఇంటిలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడంతోపాటు, వాతావరణ కాలుష్యానికి మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో గ్రీన్ క్లబ్ ట్రస్ట్ కార్యవర్గం తోట కిరణ్ కుమార్, బొలిశెట్టి మధు,మారం పవిత్ర,వందనపు శ్రీదేవి, దేవరశెట్టి నాగరాజు, అనంతల సువర్ణ,యామా రజిని, దారం శ్రీనివాస్,గెల్లి అంజన్ ప్రసాద్ ,కక్కిరేణి రవిచంద్ర, మంచాల శ్యామ్,తల్లాడ రామచంద్రయ్య ,కొక్కుల సంపత్,రావిరాల సురేందర్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

శకుంతలమ్మకు నివాళులు

నవతెలంగాణ-నకిరేకల్



నకిరేకల్ మండలం మార్రూర్ గ్రామానికి చెందిన బీరవోలు శకుంతలమ్మ అనారోగ్యంతో మృతి చెందారు.ఆదివారం ఎమ్మెల్యే వేముల వీరేశం ఆమె మృతదేహాన్ని సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించాలి

- ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి



నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా జీతాలు చెల్లించాలని నల్లగొండ ఖమ్మం-వరంగల్-ఉపాధ్యాయఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు.నల్లగొండ జిల్లాకేంద్రంలో జరుగుతున్న టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభల్లో ఆదివారం తెలంగాణ రాష్ట్రమోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ (నూతనసంవత్సర క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించి మాట్లాడారు.మోడల్ స్కూల్ఉపాధ్యాయులకు 010 పద్దు ద్వారా వేతనాలు అందించాలని, వివిధ కారణాలతో మరణించిన మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల వారసులకు కారుణ్య నియామకాలు చేపట్టాలని కోరారు., రెండవ దశలో నియామకమైన వారికి నోషనల్ సర్వీస్ కల్పించాలని,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుకె. జంగయ్య, చావా రవి, తెలంగాణ రాష్ట్రమోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.కొండయ్య, మహేష్, టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కోశాధికారి లక్ష్మారెడ్డి, రాష్ట్ర నాయకులు రాజశేఖర్‌రెడ్డి,వెంకట్,శ్రీనివాసచారి,వెంకటేశం, రాష్ట్ర మోడల్ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ నాయకులు క్రాంతి కుమార్, మోహన్‌రావు, వెంకటేశ్వర్లు, శ్రీనివాస్, పటాలే, బాలకృష్ణ, పాల్గొన్నారు.



వామపక్షాల ఆధ్వర్యంలో నేడు నిరసన కార్యక్రమం

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్‌పై పార్లమెంటు సమావేశాల్లో కేంద్ర హోంమినిస్టర్ అమిత్ షా చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా నేడు (30న) చేపట్టే నిరసన కార్యక్రమాలు జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి మండారి డేవిడ్‌కుమార్, సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు బూర వెంకటేశ్వర్లు ఎంసిపిఐ జిల్లా కార్యదర్శి నజీర్ లు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక సీపీఐ(ఎం) కార్యాలయంలో జరిగిన వామపక్ష పార్టీల సమావేశంలో వారు మాట్లాడారు. దేశ వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేయాలని 10 వామపక్ష పార్టీలు పిలుపునిచ్చాయని తెలిపారు. దేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడం కోసం వామపక్షాల ఆధ్వర్యంలో కేంద్ర బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న రాజ్యాంగ వ్యతిరేక విధానాలపై అనేక పోరాటాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. 75వ రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పార్లమెంటులో అంబేద్కర్‌ను అవమానపరిచే విధంగా అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రిని వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై దుర్మార్గంగా మాట్లాడిన హెూం మంత్రి అమిత్ షా వ్యాఖ్యల నిరసిస్తూ వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమాల్లో ప్రజాస్వామిక వాదులు అభ్యుదయవాదులు వామపక్ష వాదులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు,కొలిశెట్టి యాదగిరిరావు, ములకలపల్లి రాములు,కోట గోపి సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ నాయకులు కునుకుంట్ల సైదులు, పిడమర్తి భరత్, సీపీఐ సీనియర్ నాయకులు దంతాల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ బహిరంగసభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-చౌటుప్పల్



నేడు నల్లగొండలోని ఎన్‌జీ కళాశాల గ్రౌండ్‌లో నిర్వహించనున్న బహిరంగసభను జయ ప్రదం చేయాలని ఆ పార్టీ మండలకార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం మున్సిపల్ కేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. భారత కమ్యూనిస్టుపార్టీ 99 సంవత్సరాలు పూర్తి చేసుకొని డిసెంబర్ 26 నాటికి 100వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా బహిరంగసభ నిర్వహిస్తున్నట్టు తెలిపారు. బహిరంగసభకు పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు, సానుభూతిపరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో నాయకులు పిల్లి శంకర్, టంగుటూరి రాములు, నీల భిక్షపతి, దాసరి అంజయ్య కృష్ణ, యాదయ్య పాల్గొన్నారు.

డిశంబర్ 31 వేడుకలు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలి

- 31వ తేది రాత్రి 10 గం. నుండి స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్
- డ్రంక్ అండ్ డ్రైవ్ లో పట్టుబడ్డ వారిపై కేసు నమోదు చేసి బైండోవర్
- ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా డిసెంబర్ 31 న నిర్వహించుకునే వేడుకలు జిల్లా ప్రజలు యువత శాంతి యుత వాతావరణంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం జరుపుకోవాలని జిల్లా యస్.పి శరత్ చంద్ర పవార్ తెలిపారు. ఆదివారం మీడియాకు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. డిసెంబర్ 31 వేడుకలు నిర్వహించుకునే ప్రజలు ప్రమాదాలకు దూరంగా ఉంటూ పోలీసు వారి సూచనలు పాటించాలి, వేడుకలు నిర్వహించుకునే వారు ఇతరుల మనోభావాలు దెబ్బతినకుండా, ప్రమాదాలకు దూరంగా ఉంటూ నిర్వహించుకోవాలని అన్నారు. మద్యం దుకాణాలు, వైన్ షాప్స్ రాత్రి 12.00 గంటల వరకు బార్స్, రెస్టారెంట్స్ రాత్రి 1.00 గంట వరకు ప్రభుత్వం అనుమతించిన సమయపాలన పాటించాలి. అన్నారు. 31వ తేది రాత్రి 10 గం. నుండి స్పెషల్ డ్రంకెన్ డ్రైవ్ నిర్వహిస్తాము.మద్యం సేవించి వాహనాలు నడిపితే అలాంటి వారిని అదుపులోకి తీసుకుని కేసులు నమోదు చేసి కోర్టు లో హాజరు పరుస్తాము, అని హెచ్చరించారు. అదేవిదంగా వాహనము సీజ్ చేయడం లైసెన్స్ రద్దు చేయడం , బైయిండోవర్ లాంటి చట్ట పరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. గంజాయి, డ్రగ్స్ ఇతర మాదకద్రవ్యాలు సేవించే వారి పై ఎప్పటికప్పుడు డ్రగ్స్ టెస్టింగ్ కిట్ల ద్వారా తనిఖీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ట్రిబుల్‌రైడింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, హెల్మెట్ లేకుండ వాహనం నడిపితే కూడా చట్ట పరమైన చర్యలు తప్పవు. అని చెప్పారు.మఫ్టీ టీమ్స్, స్పెషల్ బ్రాంచ్ సిబ్బంది తో అక్రమ సిట్టింగులు, ఆరుబయట మద్యం సేవించడం, గుంపులు గుంపులుగా తిరుగుతూ మహిళలను వేదింపులకు గురి చేస్తూ,ఇబ్బందులను పెట్టే వారిపై షి టీం బృందాలు ఎప్పడికప్పుడు పర్యవేక్షణ చేయడం జరుగుతుంది.ఆర్కెస్ట్రా, డి.జే లు, మైకులు



ఉపయోగించడం, బాణసంచా నిషేధం. నిబంధనలు అతిక్రమిస్తే చట్ట పరమైన చర్యలు తప్పవు. అన్నారు. ముఖ్యంగా యువత పై కేసు నమోదు ఐతే భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు,ఇతర దేశాలకు వెళ్ళుటకు వీసాలు లాంటివి ఇవ్వబడవు, కావున యువత గమనించగలరని సూచించారు. మద్యానికి దూరంగా ఉండాలి తల్లిదండ్రులు పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి.వేడుకల్లో అపశృతులు జరగకుండా వాహన తనిఖీలు, పెట్రోలింగ్, పికేట్స్, మఫ్టీ టీమ్స్, ముఖ్యమైన కూడలిలలో సి.సీ కెమరాలు ఏర్పాటు లాంటి ముందస్తు చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పోలీసుల సూచనలను పాటిస్తూ జిల్లా ప్రజలు , యువత యొక్క అమూల్యమైన జీవితం ప్రమాదాల బారిన పడకుండా చూడడం పోలీస్ వారి . బాధ్యత అన్నారు.ప్రజలు పోలీసు వారి సూచనలు పాటిస్తూ ప్రమాద రహిత నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవ తెలంగాణ-మద్దిరాల



మండల పరిధిలోని గోరెంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1987-88 పదవ తరగతి పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించుకున్నారు. ఎక్కడెక్కడో ఉద్యోగాలు చేస్తూ వివిధ హెూదాల్లో స్థిరపడిన వారంతా మరోసారి తాము చదివిన బడిలో కలుసుకొని ఆ పాత మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. ప్రతి ఒక్కరి జీవితంలో స్నేహితుల పాత్ర ఎంతో కీలకమని, ఆట పాటలు, చిల్లర పనులు, కష్ట సుఖాలు, ఇలా ఏదైనా కాని అన్నింట్లో మన వెన్నంటే ఉండీ సపోర్ట్ చేసేది ఒక స్నేహితులు మాత్రమే అని ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు.అందరి జీవితంలో చెరగని ముద్ర వేసేది పదవ తరగతి వరకు చదువుకున్న స్నేహితులతో, వారితో ఉన్న జ్ఞాపకాలు ఎన్నటికి మరచిపోనివి మరుపు రానివని పదో తరగతి తర్వాత దూరమైన అలాంటి స్నేహితులను మళ్లీ ముప్పై ఆరు ఏళ్ల తర్వాత అందరు ఆత్మీయ సమ్మేళనం పేరుతో కలుసుకుంటే ఎంత ఆనందంగా ఉంటుందో చెప్పలేమని అన్నారు.అలా కలిసి జ్ఞాపకాలు నెమరేసుకున్నారు.అనంతరం విద్యా బుద్దులు నేర్పిన గురువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అనాటి ప్రధానోపాధ్యాయులు రంగారెడ్డి,ఉపాధ్యాయులు కృష్ణారెడ్డి,మన్సూర్ అలీ,అటెండర్ సోమారాజు, ఎర్రం శెట్టి ఇందిరా,బద్దం అమృతా రెడ్డి, ఎలిమినేటి రామ్మోహన్, చిదిరాల శ్రీనివాస్,బద్దం వెంకట్ రెడ్డి,గిలకత్తుల వెంకటరమణ గౌడ్ ,తాల్లపల్లి మల్లేష్,శ్యాం, దుగ్యల నాగేశ్వర్ రావు,లింగారెడ్డి,రేణుక, చాంద్ బేగం, పద్మ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE PRL. DISTIRCT AND SESSIONS JUDGE:: YADADRI BHONGIR :: AT BHONGIR
I.A.NO 521 OF 2023
IN
I.A.NO 1128 OF 2019
IN
O.S.No. 132of 2012

Between:
BalguriVijayaBhaskar Reddy & Others
....Petitioners/Proposed Respondent No.114 to 128
A N D
1.KurapatiKavitha....Respondent/Petitioner/plaintiff
2.KurapatiAbhinandan& 88 Others ...Respondents/Defendants

To:
1) Kum. KURRAPATI BHARGAVI, D/o. K.Abhinandan, Aged about 26 years, Occ: Pvt. Employee, R/o.D.No. 3-9-172,Baharpet, Bhongir Town and Mandal, Nalgonda District.(R-4)
2) MEKALA BADRAIAH, S/o .Myakala Narasaiah, Aged about 54 years, Occ: Agriculture, R/o. Nandagutta, Bhongir Town & Mandal, Nalgonda District.(R-9) 3)KADIRI PARVATHALU, S/o. Sathaiah Aged about 57 years, Occ: Agriculture, R/o.Nandagutta, Bhongir Town & Mandal, Nalgonda District.(R-11)
4)KADIRI VEERESHAM, S/o. Sathaiah Aged about 50 years, Occ: Agriculture, R/o. Nandagutta, Bhongir Town & Mandal, Nalgonda District.(R-18)
5)POKALA DEVENDER, S/o. P. Narayana, Aged about 46 years, Occ: Agriculture, R/o. H-No.3-5-20, (New H-No.2-12-90),Pochammawada, Bhongir Town and Mandal, Nalgonda District.(R-20)
6) KADIRI AILAIAH, S/o. K. Sathaiah. Aged about 69 years, Occ: Agriculture, R/o.Nandagutta, Bhongir Town and Mandal, Nalgonda District.(R-23)
7)MUSHYAM RAM RAVINDER, S/o. M. Ramchander, Aged about 30 years, Occ: Business, R/o.12-1/C/10, Satyanagar, Nalgonda District.(R-37)
8) MYLARAM BHARATHI, D/o. Late D. BalaNarsimha, Aged about 35 years, Occ:House wife, R/o.H-No.3-9-74, Dhobiwada, Bhongir Village, Nalgonda District.(R-43)
9) THANGALAPALLI NARENDER, S/o. Eswaraiah, Aged about 28 years, Occ:Agriculture, R/o.H-No.3-4-161, Meena Nagar, Bhongir Village, Nalgonda District.(R-45)
10) MYLARAM SRINIVAS, S/o. M. Laxmaiah, Aged about 30 years, Occ:Agriculture, R/o.H-No.3-9-75, Dhobiwada, Bhongir Village, Nalgonda District.(R-46)
11)GUNTAKANTI RAMESH, S/o. Mallaiah, Aged about 30 years, Occ:Agriculture, R/o. Bibinagar, Nalgonda District.(R-50)
12) JITTA LALITHA, W/o. Anji Reddy, Aged about 35 years, Occ:House wife, R/o.Nawathpalli Village, Bhongir Village, Nalgonda District.(R-51)
13) MALLA BALAKRISHNA, s/o. Mallaiah, Aged about 35 years, Occ:Business, R/o.H-No.2-8-244, Kamunikantha, Bhongir Village, Nalgonda District.(R-54)

NOTICE

Please take notice that the above I.A.No.521/2023 is filed by the petitioners/Proposed Respondents No.114 to 128 U/O. I Rule 10 of CPC seeking to implead the petitioners Proposed Respondents No.114 to 128 in the main suit and final decree proceedings against you i.e., Respondents /Defendants No.4, 9, 11, 18, 20, 23, 37, 43, 45, 46, 50, 51 & 54 and others and the said I.A. is posted on 10-01-2025 for your appearance. Inspite of this notice if you above addresses failed to appear before the above said court on 10-01-2025 at 10:30 A.M. either in person or through an Advocate , the matter will be decided in ex-parte as per law.

// BY ORDER OF THE HON'BLE COURT//
BOBBALA KESHAVA REDDY
B.VEDESHWAR
ADVOCATES:BHONGIR
(COUNSEL FOR THE PETITIOERS)
CELL No.9866383083
Bhongir
Date: 28.12.2024

IN THE COURT OF THE HON'BLE PRL. DISTIRCT AND SESSIONS JUDGE:: YADADRI BHONGIR :: AT BHONGIR
I.A.NO 520 OF 2023
IN
I.A.NO 1128 OF 2019
IN
O.S.No. 132 of 2012

Between:
BalguriVijayaBhaskar Reddy & Others
....Petitioners/Proposed Respondent No.114 to 128
A N D
1.KurapatiKavitha....Respondent/ Petitioner/plaintiff
2.KurapatiAbhinandan& 88 Others Respondents/Defendants

To:
1) Kum. KURRAPATI BHARGAVI, D/o. K.Abhinandan, Aged about 26 years, Occ: Pvt. Employee, R/o.D.No. 3-9-172, Baharpet, Bhongir Town and Mandal, Nalgonda District.(R-4)
2) MEKALABADRAIA,S/o.Myakala Narasaiah, Aged about 54 years, Occ: Agriculture, R/o. Nandagutta, Bhongir Town & Mandal, Nalgonda District.(R-9)
3) KADIRI PARVATHALU,S/o. Sathaiah, Aged about 57 years, Occ: Agriculture, R/o. Nandagutta, Bhongir Town & Mandal, Nalgonda District.(R-11)
4) KADIRI VEERESHAM, S/o. Sathaiah, Aged about 50 years, Occ: Agriculture, R/o.Nandagutta,Bhongir Town & Mandal, Nalgonda District.(R-18)
5) POKALA DEVENDER, S/o. P. Narayana, Aged about 46 years, Occ: Agriculture, R/o. H-No.3-5-20, (New H-No.2-12-90), Pochammawada, Bhongir Town and Mandal, Nalgonda District.(R-20)
6) KADIRI AILAIAH, S/o. K. Sathaiah. Aged about 69 years, Occ: Agriculture, R/o.Nandagutta, Bhongir Town and Mandal, Nalgonda District.(R-23)
7) MUSHYAM RAM RAVINDER, S/o. M. Ramchander, Aged about 30 years, Occ: Business, R/o. 12-1/C/10, Satyanagar, Nalgonda District.(R-37)
8) MYLARAM BHARATHI, D/o. Late D. BalaNarsimha, Aged about 35 years, Occ:House wife, R/o.H-No.3-9-74, Dhobiwada, Bhongir Village, Nalgonda District.(R-43)
9) THANGALAPALLI NARENDER, S/o. Eswaraiah, Aged about 28 years, Occ:Agriculture, R/o.H-No.3-4-161, Meena Nagar, Bhongir Village, Nalgonda District.(R-45)
10) MYLARAM SRINIVAS, S/o. M. Laxmaiah, Aged about 30 years, Occ:Agriculture, R/o.H-No.3-9-75, Dhobiwada, Bhongir Village, Nalgonda District.(R-46)
11) GUNTAKANTI RAMESH, S/o. Mallaiah, Aged about 30 years, Occ:Agriculture, R/o. Bibinagar, Nalgonda District.(R-50)
12) JITTA LALITHA,W/o.AnjiReddy, Aged about 35 years, Occ:House wife, R/o.Nawathpalli Village, Bhongir Village, Nalgonda District.(R-51)
13) MALLA BALAKRISHNA, s/o. Mallaiah,Aged about 35 years, Occ:Business,R/o.H-No.2-8-244, Kamunikantha, Bhongir Village, Nalgonda District.(R-54)

NOTICE

Please take notice that the above I.A.No.520/2023 is filed by the petitioners/Proposed Respondents No.114 to 128 U/S. 10 of CPC seeking to stay all further proceedings in the suit and final decree proceedings against you i.e., Respondents/Defendants No.4, 9, 11, 18, 20, 23, 37, 43, 45, 46, 50, 51 & 54 and others and the said I.A. is posted on 10-01-2025 for your appearance. Inspite of this notice if you above addresses failed to appear before the above said court on 10-01-2025 at 10:30 A.M. either in person or through an Advocate , the matter will be decided in ex-parte as per law.

// BY ORDER OF THE HON'BLE COURT//
BOBBALA KESHAVA REDDY
B.VEDESHWAR
ADVOCATES:BHONGIR
(COUNSEL FOR THE PETITIOERS)
CELL No.9866383083
Bhongir
Date: 28.12.2024

IN THE COURET OF THE HON'BLE SENIOR CIVIL JUDGE AT: NALGONDA
E.P.NO.14 OF 2021
IN
O.S.NO.347 OF 2012

Between:
Voliti Raja Mohan Prasad Decree Holder R/by his G.P.A.Holder Sriramulu
....Durgam Plaintiff.
A N D
Marneni Jojaiah@ Bangi Jojaiah & others.
...Judgement Debtors Defendants

To
1)Marnenti Jojjaiah @ Bangi Jojaiah S/o thamasaiah aged 91 yrs,
2)Marnenei Thamasaiaha S/o Jojaiah aged 59 yrs, Occu: Cooli
3)Kurapati Klemintia W/o parscal Aged 27yrs, occu: Hosue wife,
4)Kurapati sagar S/o Pascal aged 24 yrs, Occu: Ovt. Employee R/o
5)Marneni Anjeelamma W/o late Jwanes @ Jornisu Aged 54 yrs, Occu:Home Maker
6)Marneni Praveen Kumar S/o Lae Jawanes @ Jornisu Aged 27yrs, Occu: Pvt. Employee
7)Marneni Bala Pavan Kumar S/o Lae Jwanes @ Jornisu Aged 27 yrs, Occu:Pvt. Employee
8)Marneni Prakash @ Prakash Rao S/o Jojaiah Aged 54 yrs, Occu: agril.,
9)Marneni Alexender S/o Jojaiah aged 46 yrs, Occu: Pvt. Employee

All are R/o Kammagudem H/o Mungode (V) &(M) Nalgonda Dist. The above named Decree Holder /Plaintiff filed an application before the Hon'ble Court by raising objections over the sale deed and your names are shown as parties in the said execution proceedings. and the said matter stands posted on_10/01/2025 for your appearance.

Hence you are hereby directed to appear before the Hon'ble Court on 10/01/2025 at 10.30 A.M. either in person or through pleader along with all required documents, otherwise the matter will be decided accordingly.

//By order of the Court//
T.Chandrasekhar Reddy
Advocate
H.No. 6-7-491
Ravindranagar Colony
Nalgonda. Cell. 9848275245

మధ్యాహ్న భోజన పథకం మెనూను పరిశీలిస్తాం

కలెక్టర్ హనుమంతరావు

నవతెలంగాణ-భువనగిరికలెక్టరేట్



యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో ఉన్న 658 ప్రభుత్వ పాఠశాలలు ఉన్నాయని, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజనం పథకం అమలు తీరును,జిల్లా అధికారులు, జిల్లా ప్రత్యేక అధికారులు, మండల అధికారులు సోమవారం పరిశీలించనున్నట్లు కలెక్టర్ హనుమంతరావు తెలిపారు.పాఠశాలలో మెనూ ప్రకారం విద్యార్థులకు వంట చేస్తున్న విధానాన్ని పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. మంచినీరు, వంట పాత్రలు, పరిసర ప్రాంతాలు, నాణ్యతా ప్రమాణాలు పాటించడం జరుగుతుందా లేదా అని జిల్లా స్పెషల్ అధికారులు, మండల అధికారులు పరిశీలించనున్నారు. మధ్యాహ్నం భోజనాన్ని పథకాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, కమిటీ పర్యవేక్షించడం జరుగుతుందా మరియు వండిన వంటను రుచి చూసి విద్యార్థులకు వడ్డించడం జరుగుతుందా లేదా అని పరిశీలించనున్నారు. ఈరోజు పరిశీలించగా,ఇంకా మిగిలి ఉన్న పాఠశాలలను 31 వ తేదీన కూడా పరిశీలించడం జరుగుతుందని తెలిపారు.అనంతరం రెసిడెన్షియల్ స్కూల్స్, పోస్ట్ మెట్రిక్ హాస్టల్స్, ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ, హాస్టల్లో చదువుతున్న పిల్లలకు, ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు హెల్త్ చెకప్ లు నిర్వహించడం జరుగుతుందని, డాక్టర్స్ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి , స్క్రీనింగ్ అనంతరం విద్యార్థులకు ఏమైనా పెద్ద అనారోగ్య సమస్యలు ఉంటే హాస్పటల్‌కు రిఫర్ చేయడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు చిన్న చిన్న ఆరోగ్య సమస్యలు ఉంటే వెంటనే మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.అనంతరం జిల్లా లో 85 హాస్టల్స్ లో రాత్రి నిద్రలో భాగంగా జిల్లా అధికారులు,ప్రత్యేక అధికారులు, మండలఅధికారులు హాస్టల్‌కు వెళ్లి రోజు వారి మెనూతచార్టును పరిశీలించి, మెనూ ప్రకారం వంట చేయటం జరుగుతుందా లేదా అని, వండుతున్న వంటశాల పరిశీలించి, నాణ్యతాప్రమాణాలు పాటిస్తున్నారా లేదా అని, పరిసరాలు శుభ్రంగా ఉన్నాయని లేదా అని పరిశీలించనున్నారు. జిల్లా యంత్రాంగం మొత్తం వారి వారికి కేటాయించిన హాస్టల్స్ లలో రాత్రి నిద్ర కార్యక్రమంలో పాల్గొననున్నారని, కలెక్టర్, రెవెన్యూ జిల్లా అదనపు కలెక్టర్, స్థానిక సంస్థల కలెక్టర్, జిల్లా స్థాయిలో ఉన్న అధికారులు, ప్రత్యేకఅధికారులు, మండల అధికారులు సోమవారం రోజు సాయంత్రం వారికి కేటాయించిన హాస్టల్స్ లో రాత్రి నిద్ర చేయడం జరుగుతుందని తెలిపారు.

బీసీ రిజర్వేషన్లు పెంచాలి

రిజర్వేషన్లు పెంచకుండా ఎన్నికలకు వెళ్తే ఊరుకోం

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం



త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు రిజర్వేషన్‌లు పెంచకుండా ఎన్నికలకు వెళితే రాష్ట్రంలో అగ్గిరాజేస్తామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు.ఆదివారం ఆయన మండలం మల్లారెడ్డి గూడెం గ్రామంలో విలేకర్లతో మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు పెంచాలని డిమాండ్ చేశారు.జనాభా దామాషా ప్రకారం బీసీలకు రావాల్సిన వాటా బీసీలకు దక్కాలన్నారు.రాష్ట్రంలో అత్యధిక శాతం ఉన్న బీసీలకు 69 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని కోరారు.స్థానికసంస్థల ఎన్నికల్లో బీసీల వాటా బీసీలకు దక్కేందుకు అసెంబ్లీలో ప్రత్యేకచట్టం చేయాలన్నారు,ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అఖిలపక్ష పార్టీలను ఢిల్లీకి తీసుకెళ్లి కేంద్రాన్ని ఒప్పించాలని పేర్కొన్నారు.పిడికెడు శాతం మంది ఉన్న వాళ్లకు పదవులు ఇచ్చి 60 శాతానికి పైగా ఉన్న వాళ్లను అణగదొక్కాలని చూస్తే సహించేది లేదని హెచ్చరించారు.రాష్ట్రంలో కులాగరణ సర్వే సంపూర్ణంగా జరగలేదన్నారు.ప్రభుత్వం 98 శాతం కులాకరణ జరిగిందని చెప్పడం సరికాదన్నారు.రాష్ట్రంలో కేవలం 1,6 000 వేల కుటుంబాలను మాత్రమే సర్వే చేశారని, మిగతా వారిని సర్వే చేయలేదన్నారు. గుడిసెలలో ఉన్న వారిని వలస ప్రజలు సంచార జాతులు లాంటి ప్రజలను ప్రభుత్వం పరిగణలోకి తీసుకోవడం లేదన్నారు.ఆయన వెంట బీసీ సంఘం నాయకులు గుండె వెంకటేష్, కే మల్లేశం, వీరమల్లస్వామి, నర్రి నరసింహ, మర్రి ఎట్టయ్య లింగస్వామి మహేందర్ తదితరులు ఉన్నారు.

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల మరమ్మతులన్నింటిని జనవరి15 లోపు పూర్తి చేయాలి

- కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-నల్లగొండ ప్రాంతీయ ప్రతినిధి



నల్గొండ అర్బన్ కాలనీలో నిర్మిస్తున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కాలనీ సముదాయంలో చిన్న చిన్న మరమ్మతులన్నింటిని జనవరి15 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశించారు.ఆదివారం ఆమె సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ కార్యాలయం వెనకవైపు నిర్మిస్తున్న నల్గొండ అర్బన్‌కాలనీలోని ఇండ్లను తనిఖీ చేశారు. ఇది వరకే నిర్మించిన ఇళ్లలో చిన్న చిన్న రిపేర్లకు సంబంధించి అంచనాలను రూపొందించి జనవరి 15 లోపు పూర్తి చేయాలన్నారు.అర్బన్ కాలనీలో మౌలిక వసతులకు సంబంధించి తాగునీటి సరఫరా, మరియు మురుగునీటి పనులు,విద్యుత్తు తదితర పనులన్నింటిని పూర్తి చేయాలని ఆదేశించారు. కాగా ఈ కాలనీలో సుమారు 550 గృహాలు జీ ప్లస్ టు మోడల్‌లో నిర్మిస్తున్న విషయం తెలిసిందేనన్నారు.ఈ సందర్భంగా అధికారులు ఇదివరకే నిర్మించిన ఇండ్లను బ్లాకుల వారిగా చిన్న చిన్న డ్యామేజీల మరమ్మతులను పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, గృహనిర్మాణశాఖ పీడీ రాజకుమార్, పంచాయతీరాజ్ ఎస్ఈ తిరుపతయ్య, ఈఈ పీఆర్ తదితరులు పాల్గొన్నారు.